


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 274 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | వెల : 4/-


### రేవంత్ రెడ్డి మెదక్‌కు వచ్చేందుకు
# భయపడుతున్నాడు

- రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ..
- స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిందని
- దుబ్బాక ప్రచారంలో హరీశ్‌రావు
- మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపు
- తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడు
- తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా



హైదరాబాద్
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ - మిగతా3లో



## సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ

# దక్షిణాదిపై కేంద్రం వివక్ష



- బీజేపీకి లైఫ్ లైన్ అసదుద్దీన్ ఒవైసీయే.. ఆయనే వారికి దేవుడు: రేవంత్ రెడ్డి
- మజ్లిస్ పార్టీని చూపించి ఇంకా ఎంతకాలం ఓట్లు అడుగుతారని ప్రశ్న
- తెల్లారితే బీజేపీ అసదుద్దీన్‌ను తలుచుకుంటుందని వ్యాఖ్య
- రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 42 పైసలు వస్తున్నాయి
- అదే బీహార్ రూపాయి చెల్లిస్తే ఆరు రూపాయలు వెళుతున్నాయి
- తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం, కవిత అంశాలపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- తిరుమల లడ్డూ వ్యవహారం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిందన్న ముఖ్యమంత్రి
- తెలంగాణలో అన్ని దేవాలయాల్లో విజయ డెయిరీని ఉపయోగిస్తున్నట్లు స్పష్టీకరణ
- కవిత జైలుకు వెళ్తే కేటీఆర్, హరీశ్ రావు సీఎం కావాలని చూస్తున్నారని వ్యాఖ్య
- పంపకాల్లో తేడా రావడంతో కొట్టుకుంటున్నారన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్
బీజేపీకి లైఫ్‌లైన్ అసదుద్దీన్ ఒవైసీయేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీ నాయకులు అసదుద్దీన్ ఒవైసీ పేరును ఎన్నిసార్లు తలుచుకుంటారోనని ఎద్దేవా చేశారు. మజ్లిస్ పార్టీని చూపించి ఇంకా ఎంతకాలం ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. బీజేపీ తెల్లారితే అసదుద్దీన్‌నే తలుచుకుంటారని, ఆయనే వారికి దేవుడు అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై తీవ్రంగా మండిపడ్డారు. మోదీని చూసి ఓటు వేయాలని బీజేపీ నాయకులు చెబుతున్నారని, గల్లీ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు వచ్చాయని ఇప్పుడు బీజేపీ నేతలు వచ్చి కేంద్రం నుంచి నిధులు తీసుకు వస్తామని చెబుతున్నారని - మిగతా3లో

## ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్చే దిన్'



- శతాబ్ది ఉత్సవాల్లో మోహన్ భగవత్ వ్యాఖ్య
- రామాలయం నిర్మాణంపై ఆర్ఎస్ఎస్ పట్టుదలగా వ్యవహరించిందని వెల్లడి
- ఆలయ నిర్మాణానికి సహకరించిన పార్టీలు లాభపడ్డాయని వివరణ

## డిజిటల్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి ఎస్ఓపీని రూపొందించండి




- కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం
- డిజిటల్ మోసాలపై సుమోటోగా సుప్రీం కోర్టు విచారణ
- అనుమానాస్పద లావాదేవీలపై కస్టమర్లకు బ్యాంకులు అప్రమత్తం చేయాలని ఆదేశం
- "బ్యాంకులు కేవలం లాభాపేక్షతో, వ్యాపార ధోరణిలో ఉండి, నేరగాళ్లు సులభంగా దోపిడీ సొమ్మును తరలించడానికి వేదికలుగా మారుతున్నాయి"



## తొలి ఎన్నికల బరిలో విజయ్

- రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!
- చెన్నైలోని విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలపై విజయ్ గురి
- పట్టణ, ప్రాంతీయ ఓటర్లను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహం
- రెండు స్థానాల్లోనూ అధికార డీఎంకేతోనే విజయ్ ప్రధాన పోటీ

# ముగబోయిన మైకులు!



- ప్రచార పర్వం ముగిసింది
- తాయిలాల పంపిణీ జోరందుకుంది!
- పురపాలక ఎన్నికలకు విస్తృతంగా ప్రచారం చేసిన రాజకీయ పార్టీలు
- ఫిబ్రవరి 11న పోలింగ్
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల అధికారుల ఏర్పాట్లు
- పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు
- ప్రతి కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం
- ఈసారి బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఓటింగ్ జరగనుంది

హైదరాబాద్:
తెలంగాణలో పురపోరు ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. - మిగతా3లో



## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి

- బండి సంజయ్, గంగుల తీరుతో కరీంనగర్ అవినీతిమయమైంది
- కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం కుదర్చుకున్నాయి
- రెండు పార్టీల అవగాహనతో అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపణ
- పదేళ్లలో కరీంనగర్ నిర్లక్ష్యానికి గురయిందని విమర్శ



## ఎస్ఐఆర్ ప్రక్రియకు అడ్డంకులు రానివ్వం

- అవసరమైతే ఆదేశాలు జారీ చేస్తాం: సుప్రీంకోర్టు
- ఎస్ఐఆర్ ప్రక్రియను ఎవరూ అడ్డుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు
- మాస్ ఎక్స్‌క్లూజన్ జరగకూడదన్న వాదనపై కోర్టు స్పందన

## చంద్రయాన్-4 దిగేది... అచ్చోటనే!

- చంద్రుడిపై 'విక్రమ్' ల్యాండర్
- దిగేది 'మోన్స్ మౌటన్' పర్వతం వద్దనున్న చదునైన ప్రదేశంలో..
- 'చంద్రయాన్-2' ఉపగ్రహంలోని కెమెరా తీసిన ఛాయాచిత్రాలను విశ్లేషించి వారు ల్యాండింగ్ ప్రాంతంపై తాజా నిర్ణయం



# ఆర్‌ఎస్‌ఎస్ వల్లే బీజేపీకి 'అచ్చే దిన్'

దేశంలో బీజేపీ అప్రతిహత విజయాలకు ఆర్‌ఎస్‌ఎస్ విధానాలే కారణమని, సంఘ్ వల్లే బీజేపీకి అచ్ఛే దిన్ వచ్చాయని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఆర్‌ఎస్‌ఎస్ కు అచ్ఛే దిన్ వచ్చాయన్న వ్యాఖ్యలపై భగవత్ స్పందించారు. నిజానికి బీజేపీ అధికారంలోకి రావడానికి, ఆ పార్టీకి మంచి రోజులు రావడానికి కారణం ఆర్‌ఎస్‌ఎస్ అని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం విషయంలో సంఘ్ పట్టుదలగా వ్యవహరించడం, ఈ ఉద్యమానికి సహకరించిన పార్టీలకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. దీంతోపాటు స్వయంసేవకుల కఠోర శ్రమ కూడా ఉందని భగవత్ స్పష్టం చేశారు.

**సావర్కర్‌కు భారతరత్నపై..**

హిందూత్వ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్‌కు 'భారతరత్న' ఇవ్వాలనే డిమాండ్‌పై భగవత్ స్పందించారు. అవార్డు



కమిటీలో తాను లేనని చెబుతూ.. ఆ కమిటీలో ఉన్న వారిని కలిస్తే ఈ విషయం తప్పకుండా ప్రస్తావిస్తానని చెప్పారు. నిజానికి సావర్కర్ కు భారతరత్న ఇస్తే ఆ అవార్డుకే ఖ్యాతి పెరుగుతుందని చెప్పారు. ఎలాంటి పురస్కారాలు పొందకున్నా కూడా సావర్కర్ కోట్లాది భారతీయుల హృదయాల్లో చక్రవర్తిగా నిలిచారని భగవత్ కొనియాడారు.

**ఉపాధి కల్పనపై..**

భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి 'మాస్ ప్రొడక్షన్' (భారీ ఉత్పత్తి) కంటే 'ప్రొడక్షన్ బై మాసెస్' (ప్రజల భాగస్వామ్యంతో ఉత్పత్తి) జరగాలని భగవత్ పిలుపునిచ్చారు. ఒకేచోట భారీగా ఉత్పత్తి చేయడం కంటే ఎక్కువ చోట్ల చిన్న తరహా ఉత్పత్తి జరిపితే వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు. అప్పుడు కంపెనీల మధ్య పోటీ ధరలపై కాకుండా వస్తువుల నాణ్యతపైకి మారుతుందని వివరించారు. నాణ్యత బాగుండేలా జాగ్రత్త పడితే మన వస్తువులకు విదేశాల్లోనూ డిమాండ్ పెరుగుతుందని తెలిపారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై..**

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతలను స్వాగతించాల్సిన అవసరం ఉందని మోహన్ భగవత్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిపై పట్టు సాధించాలని సూచించారు. అయితే, టెక్నాలజీ అనేది ఉద్యోగాలను హరించేదిగా ఉండకూడదని, ఉపాధికి భంగం కలగకుండా ఏఐని ఎలా ఉపయోగించుకోవాలో మనం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

# సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య దిల్లీలో తాజాగా జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు.

**సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశం**

అయితే ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**భౌగోళిక సంబంధమే కాదు!**

"భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.15,87,43,37,500) ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని చెప్పారు.

**ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలు**

రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోదీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. దీని



వల్ల హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. బ్లూ ఎకానమీ రంగంలో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సముద్ర పరిశోధన, డేటా షేరింగ్, సామర్థ్యాభివృద్ధి రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని పంచుకోనుంది. పునరుత్పాదక శక్తి, వాతావరణ అనుకూల పరిష్కారాల్లో కూడా సహకారం పెంచాలని నిర్ణయించారు.

**అ అంశాల్లో ఒప్పందాలు ఖరారు**

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భారత్ సాధించిన విజయాలను సెషెల్స్‌తో పంచుకుంటామని ప్రధాని మోదీ చెప్పారు. చౌకగా నాణ్యమైన ఔషధాల సరఫరా, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెడికల్ టూరిజం ప్రోత్సాహం వంటి రంగాల్లో కలిసి పనిచేయనున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఫార్మాకోపియల్ సహకారం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, డిజిటల్ పరిష్కారాల జ్ఞాన భాగస్వామ్యం, ఆహార సరఫరా ఒప్పందాలు తదితర అంశాల్లో ఒప్పందాలు జరిగాయి.

**గాంధీజీ సిద్ధాంతాలు భారత్ సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం**

ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. తరతరాలుగా స్నేహబంధాన్ని వారు మరింత బలపరుస్తున్నారని తెలిపారు. పర్యటనలో భాగంగా అధ్యక్షుడు హెర్మినీ రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు భారత్ సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకంగా ఉన్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది.

**దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు**

కాగా, 2025 అక్టోబరులో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హెర్మినీకి ఇదే తొలి భారత పర్యటన. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో ఆయన పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. తాజా ఆర్థిక ప్యాకేజీ, కొత్త ఒప్పందాలతో భారత్ సెషెల్స్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడుతూ కొత్త దశలోకి అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది.

# డిజిటల్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి ఎస్‌ఓపీని రూపొందించండి

దేశంలో డిజిటల్ మోసాల ద్వారా రూ.54వేల కోట్లకు పైగా సొమ్ము దోపిడీకి గురికావడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ముమ్మాటికీ "పచ్చి దోపిడీ, డెకాయిటీ" అని వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులను ఎదుర్కోవడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికాం శాఖలతో సంప్రదించి, ఒక పక్కా 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' (ఎస్‌ఓపీ) రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.



**చిన్న రాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువే!**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సుమోటోగా ఈ కేసు విచారణను చేపట్టింది. "బ్యాంకులు కేవలం లాభాపేక్షతో, వ్యాపార ధోరణిలో ఉండి, నేరగాళ్లు సులభంగా దోపిడీ సొమ్మును తరలించడానికి వేదికలుగా మారుతున్నాయి" అని జస్టిస్ బాగ్చీ అన్నారు. 2021 ఏప్రిల్ నుంచి 2025 నవంబర్ మధ్య మన దేశంలో ఏకంగా రూ.52వేల కోట్ల సైబర్ మోసాలు జరిగినట్లు హోంశాఖ నివేదిక పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది 'అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కంటే ఇది చాలా ఎక్కువ మొత్తం' అని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. కాగా, ఈ డిజిటల్ మోసాలు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల లేదా నేరగాళ్లతో సహకరించడం వల్ల జరిగి ఉండవచ్చని ధర్మాసనం అనుమానం వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టుల పట్ల ఆర్‌బీఐ, బ్యాంకులు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.

**సుప్రీంకోర్టు ఆదేశాలు**

ఆర్‌బీఐ, టెలికాం శాఖ రూపొందించిన నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, ఈ నేరాలను సమర్థవంతంగా అరికట్టడానికి నాలుగు వారాల్లోగా ఒక ముసాయిదా ఒప్పందాన్ని సిద్ధం చేయాలని హోం మంత్రిత్వ శాఖను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ అరెస్ట్ కేసులను గుర్తించాలని సీబీఐని ఆదేశించింది. అలాగే, ఈ కేసుల్లో విచారణ జరిపేందుకు సీబీఐకి అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని దిల్లీ, గుజరాత్ ప్రభుత్వాలకు స్పష్టం చేసింది.

డిజిటల్ అరెస్ట్ బాధితులకు పరిహారం అందించే విషయంలో ఉదారంగా, ఆచరణాత్మక దృక్పథంతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. పరిహారం చెల్లింపుపై ఒక ఫ్రేమ్‌వర్క్ సిద్ధం చేయడానికి ఆర్‌బీఐ, టెలికాం శాఖ సంయుక్తంగా సమావేశం కావాలని ఆదేశించింది.

**బ్యాంకులపై ధర్మాసనం ఆగ్రహం**

సైబర్ మోసాల నివారణలో బ్యాంకులు క్రియాశీలక పాత్ర పోషించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. "కోట్లాది రూపాయల టర్నోవర్ ఉన్న వ్యాపార సంస్థల ఖాతాల్లో భారీ లావాదేవీలు జరిగితే అనుమానం రాకపోవచ్చు. కానీ కేవలం రూ.15-20 వేల పెన్షన్ తీసుకునే వ్యక్తి ఖాతా నుంచి ఒక్కసారిగా రూ.50 లక్షలు లేదా కోటి రూపాయలు విత్‌డ్రా అవుతుంటే, మీ ఏఐ టూల్స్ ఎందుకు అలర్ట్ చేయడం లేదు?" అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నించారు.

**ఏఐ వాడండి!**

ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ అడ్వకేట్ ఎన్.ఎస్.నప్పినై తన వాదనలు వినిపిస్తూ, "అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించాలి" అని సూచించారు. కేవలం ఆర్‌బీఐ సర్క్యులర్లు జారీ చేస్తే సరిపోదని, నిబంధనలు పాటించని బ్యాంకులపై జరిమానాలు విధిస్తేనే ఫలితం ఉంటుందని ఆమె అన్నారు.

**డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి?**

డిజిటల్ అరెస్ట్ అనేది ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న ఒక సైబర్ నేరం. ఇందులో నేరగాళ్లు తాము పోలీస్ ఆఫీసర్లమని, కోర్టు లేదా ప్రభుత్వ అధికారులమంటూ బాధితులను నమ్మిస్తారు. ఆడియో లేదా వీడియో కాల్స్ ద్వారా బాధితులను బెదిరించి, వారిని గృహ నిర్బంధంలో ఉన్నట్లు భ్రమ కలిగిస్తారు. తీవ్రమైన ఒత్తిడికి గురిచేసి వారి నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తారు.

## తొలి ఎన్నికల బరిలో విజయ్..



నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇది పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం ఇచ్చేందుకు రూపొందించిన వ్యూహమని టీవీకే నేతలు చెబుతున్నారు. చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం పట్టణ ఓటర్లు, మొదటిసారి ఓటు వేయనున్న యువతలో విజయ్‌కు మంచి ప్రచారం కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేయడం ద్వారా పార్టీ కేవలం చెన్నైకే పరిమితం కాదనే సంకేతాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి వెలచ్చేరి, విక్రవాండి, నాగపట్టణం వంటి నియోజకవర్గాలను కూడా పరిశీలించినా, ఓటర్లతో ఉన్న పరిచయం, క్షేత్రస్థాయిలో పార్టీ సన్నద్ధత ఆధారంగా విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలను ఖరారు చేసినట్లు సమాచారం. విజయ్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండటం, అధికార డీఎంకే బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలను పెంచుకునేందుకే రెండు చోట్ల పోటీ చేయాలనే జాగ్రత్తతో కూడిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలకు డీఎంకే ఎమ్మెల్యేలు ఏ.ఎం.వి. ప్రభాకర రాజా, ఇనిగో ఎస్. ఇరుదయరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ రెండు చోట్లా పోటీ ఆసక్తికరంగా మారనుంది. త్వరలోనే విజయ్ తన ప్రచార వ్యూహాలను ప్రకటించి, బహిరంగ సభలను ముమ్మరం చేయనున్నారు.

## చంద్రయాన్-4 దిగేది... అచ్చోటనే!




జాబిలి దక్షిణ ధ్రువంపై 2028లో 'విక్రమ్' ల్యాండర్ సురక్షితంగా దిగేందుకు చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఉండే సమతల ప్రదేశాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు ఎంపిక చేశారు. 'చంద్రయాన్-2' ఉపగ్రహంలోని కెమెరా తీసిన ఛాయాచిత్రాలను విశ్లేషించి వారు ల్యాండింగ్ ప్రాంతంపై తాజా నిర్ణయం తీసుకున్నారు. చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్ దిగాల్సిన ప్రదేశానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు ఐదు పారమితులు పెట్టుకున్నారు. అవి... ఆ ప్రదేశంలోని నేల వాలు 10 డిగ్రీల కంటే తక్కువ ఉండాలి. పెద్ద శిలలు అంతగా ఉండకూడదు. 11-12 రోజులపాటు నిరంతర సూర్యకాంతి అందుబాటులో ఉండాలి. అక్కడ బిలాలు (గోతులు) కూడా ఎక్కువగా ఉండరాదు. భూమితో నేరుగా రేడియో కమ్యూనికేషన్స్ అవకాశం ఉండాలి. ఇందుకోసం వారు చంద్రుడిపై 'మోన్స్ మౌటన్' పర్వతం చుట్టూ గల ఐదు ప్రదేశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ ఐదింటిలో ఒకటి శాశ్వత చీకటి ప్రదేశం కావడంతో దాన్ని పక్కనపెట్టారు. మిగతా నాలుగు స్థలాలకు ఎంఎం-1, ఎంఎం-3, ఎంఎం-4, ఎంఎం-5 అని పేర్లు పెట్టారు. వారి పరిశీలనలో వాటిలో ఎంఎం-4 సురక్షిత, ఆశాజనక స్థలంగా తేలింది. అందుకే చివరికి దాన్ని ఎంపిక చేశారు. ఈ స్థలం చంద్రుడి ఉపరితలంపై 84.289 డిగ్రీల దక్షిణ అక్షాంశం, 32.808 తూర్పు రేఖాంశం నడుమ ఉంది. దీని నేలపై సగటు వాలు 5 డిగ్రీలు మాత్రమే. అంటే దిగేటప్పుడు ల్యాండర్ పడిపోయే, దొర్లే అవకాశాలు తక్కువ. పైగా, ఈ ప్రదేశంలో చుట్టూ గల కొండల తాలూకు నీడ పడే అవకాశాలూ పరిమితం. తద్వారా విద్యుదుత్పత్తి కోసం ల్యాండర్ సౌరఫలకాలకు చాలినంత సూర్యకాంతి దొరుకుతుంది. ల్యాండింగ్ ప్రదేశం 'ఎంఎం-4'కు సంబంధించిన ఓవరాల్ రిస్క్ స్థాయిని 9.89 శాతంగా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ఎంఎం-1, ఎంఎం-3 ప్రదేశాల రిస్క్ స్థాయి 12 శాతం కంటే ఎక్కువ ఉంది. ఇక 'ఎంఎం-5' స్థలంలో ల్యాండింగ్ విషయంలో సేఫ్ గ్రిడ్స్ చాలా తక్కువగా ఉన్నాయి.అందుకే అంతిమంగా 'ఎంఎం-4'ను ఎంపిక చేశారు. చంద్రుడి ఉపరితలం నుంచి మట్టి, శిలలు సేకరించి వాటిని భూమికి తీసుకురావడం చంద్రయాన్-4 మిషన్ లక్ష్యం! ఇందుకోసం రోబోటిక్ ఆర్మ్, చోదక వ్యవస్థలను ఇస్రో అభివృద్ధి చేస్తోంది.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు అడ్డంకులు రానివ్వం

బంగాల్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై నెలకొన్న వివాదాల వేళ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎవరూ అడ్డుకోవడానికి అనుమతించబోమని, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలు సహించబోమని అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఆ విషయంలో అవసరమైతే తగిన ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ ఎన్‌వీ అంజారియా నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు విచారణ జరిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని, అర్హులైన ఓటర్లు తమ హక్కు కోల్పోయే అవకాశముందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారీగా ఓట్ల తొలగింపు జరగొచ్చన్న అభిప్రాయాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన సీజేఐ, ఎస్ఐఆర్ ప్రక్రియకు ఎటువంటి అడ్డంకి రానివ్వమని, ఇది రాష్ట్రాలన్నీ గమనించాలని స్పష్టం చేశారు. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీ) సమర్పించిన అఫిడవిట్‌ను కోర్టు పరిశీలించింది. ఎన్నికల అధికారులు జారీ చేసిన నోటీసులను కొందరు దుండగులు కాల్చివేశారని ఈసీ ఆరోపించింది. ఇప్పటివరకు ఆ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని కూడా తెలిపింది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఆ విషయంపై వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని బంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమానంగా వర్తిస్తుంది. ఎన్నికల ప్రక్రియను ఎవరూ దెబ్బతీయకూడదు" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇక, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహాయంగా ఉపయోగించేందుకు బంగాల్ ప్రభుత్వం 8,505 గ్రూప్-బి అధికారుల జాబితాను ఎన్నికల సంఘానికి అందజేసింది. వీరికి శిక్షణ ఇచ్చి అవసరమైన చోట వినియోగించవచ్చని కోర్టు సూచించింది. అయితే తుది నిర్ణయాలు మాత్రం ఎన్నికల రోల్ అధికారుల చేతుల్లోనే ఉంటాయని బెంచ్ స్పష్టం చేసింది.

# హనుమాన్ నగర్ లో చర్చి కూల్చివేత





**ప్రార్థనలు చేసుకునేందుకు నిర్మించుకున్న ఆరాధన స్థలాన్ని కూల్చివేయడం బావ్యం కాదు..**
**చర్చి సభ్యులు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ చర్చిని రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు పర్యవేక్షణలో సిబ్బంది సోమవారం కూల్చివేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. హనుమాన్ నగర్ ప్రాంతంలో గల ప్రభుత్వ స్థలంలో కొందరు స్మర్ణ ప్రార్ధన మందిరం పేరుతో చర్చి నిర్మిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు శనివారం నుంచి అక్కడ చర్చినిర్మించవద్దని స్థానికులకు చెప్పారు.దానికి నిరాకరించడంతో పోలీసులకు రెవెన్యూ సిబ్బందికి హనుమాన్ నగర్ బస్తీ ప్రజలకు మద్య వాగ్వివాదం జరిగింది.తిరిగి ఆదివారం చర్చికి చెందిన ఐదుగురిని రాజేంద్రనగర్ పోలీసులు స్టేషన్ కు తీసుకువెళ్లి రాత్రి వరకు కూర్చో బెట్టుకుని వదిలిపెట్టారు.సోమవారం ఉదయం రెవెన్యూ సిబ్బందితో కలసి వచ్చి నూతనంగా నిర్మిస్తున్న చర్చిని నేలమట్టం చేశారు.

**-ప్రభుత్వ స్థలంలో చర్చి నిర్మాణం చేయవద్దు..**
**తహసీల్దార్ బి.రాములు**

హనుమాన్ నగర్ లో ప్రభుత్వ స్థలంలో చర్చి నిర్మిస్తున్నారని,ఆపడానికి వెళితే సిబ్బందితో చర్చికి చెందిన వారు దురుసుగా మాట్లాడారని తహసీల్దార్ బి.రాములు తెలిపారు.చెప్పినా వినకుండ చర్చి నిర్మాణం చేస్తున్నందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కూల్చివేయడం జరిగిందన్నారు.

**-10 సంవత్సరాలుగా చర్చి ఉంది..**
**చర్చి సభ్యులు**

హనుమాన్నగర్ లో స్మర్ణ ప్రార్థన మందిరం పేరుతో 10 సంవత్సరాలుగా గుడిసెలో చర్చి కొనసాగుతుందని చర్చికి చెందిన పాస్టర్ విజయ్ పాల్,సభ్యులు ఎజ్రా, మనోహార్,దశరథ,విక్టర్ పాల్,బర్నబాస్,కోర్నేలి,లు తెలిపారు.గుడిసెలో ప్రార్థనలకు ఇబ్బందిగా ఉండటంతో ఇటుకలతో చర్చి కట్టుకుంటున్నామన్నారు. రెవెన్యూ అధికారులు చర్చి అని కూడా చూడకుండ నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని,సిలువను కూడా పడవేశారని వాపోయారు.తాము ఆస్థలాన్ని ఎక్కడకు తీసుకువెళ్లడం లేదని,దేవుని ప్రార్థించడానికి మాత్రమే ఉపయోగిస్తున్నామన్నారు.ఒక వేళ ప్రభుత్వం అందరిని అక్కడి నుంచి పంపించి వేస్తే మేము కూడా వెళ్లిపోతామని,ఎంతో కష్టపడి డబ్బులు ఖర్చు చేసి కట్టుకున్న చర్చిని కూల్చివేయడం బాధాకరమన్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ జోక్యం చేసుకుని తమకు చర్చి స్థలం ఇప్పించి ప్రభుత్వం చేత తిరిగి చర్చి నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు.

# ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలం సత్యనారాయణ యాదవ్ కు మద్దతు**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎడో వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. సోమవారం మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి చేగొండ రాజన్న యాదవ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,లు ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ,కార్మిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో క్యాతన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నుండి ఏడో వార్డు అభ్యర్థి పొలం సత్యనారాయణ ప్రజలతో అన్నా అంటే నేనున్నా అంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు అని,మంచి మనసున్న పొలం సత్యంయాదవ్ గెలుపు కోసం గడపగడప ప్రచారం చేస్తూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మున్సిపాలిటీ ఎన్నికల గతంలో ఏ కౌన్సిలర్ చేయలేని పనులు చాలా అద్భుతంగా చేసి మీకు సేవకుడిగా ఉన్నాడనీ,గద్దెరేగడి సాయికుటీర్, దుబ్బపల్లి,భరత్ నగర్,వన్ భరత్ నగర్ నుంచి క్యాతంపల్లి, పద్మావతికాలనీ బాలాజీ టౌన్షిప్ కాలనీలలో రూ.8.58 కోట్ల పనులను పూర్తి చేయడం జరిగిందనీ,కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు డ్రైనేజీ రోడ్లు పారిశుద్ధ్యం విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మందమరి మండల ఉపాధ్యక్షులు సందెనవేణి మల్లేష్ యాదవ్ కన్నెపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శేఖర్ యాదవ్,సంతోష్ యాదవ్,సాగర్ యాదవ్ బొక్కలగుట్ట సొసైటీ అధ్యక్షులు మారం లచ్చన్న యాదవ్,రాజన్న యాదవ్,ప్రకాష్ యాదవ్,కుమార్ యాదవ్ ఉప సర్పంచ్ మహంఖలి శేఖర్ సతీష్ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుల సంఘ నాయకులు కార్యకర్తలు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రేవంత్ రెడ్డి మెదక్‌కు వచ్చేందుకు భయపడుతున్నాడు

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. దుబ్బాకలో బడి కట్టింది.. గుడి కట్టింది.. ఆస్పత్రి కట్టింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతులు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డికి చురుకు తగిలితేనే పథకాలు అమలవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృ ద్ధికి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.



## ముగబోయిన మైకులు!

-మొదటిపేజీ తరువాయి

గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు, 1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.

**ఏ పార్టీ నుంచి ఎంతమంది పోటీచేస్తున్నారంటే**

రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 2680014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43023 మంది ఓటర్లు ఉన్నారు.

## దక్షిణాదిపై కేంద్రం వివక్ష

-మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధులు సహజంగానే వస్తాయని, వీరు తేవడమేమిటని అన్నారు. ప్రత్యేకంగా వారు ఏమైనా నిధులు తెస్తే చెప్పుకోవాలని అన్నారు. తెలంగాణ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 42 పైసలు వస్తున్నాయని, అదే బీహార్ రూపాయి చెల్లిస్తే ఆరు రూపాయలు వెళుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దక్షిణాదిను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక నిధులు ఇస్తున్నారని, ఈ వివక్షపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. భారీ ప్రాజెక్టులు అన్నీ ఉత్తరాదికే వెళుతున్నాయని ఆరోపించారు. కేంద్రం కొత్తగా ఇచ్చిన ప్రాజెక్టులు ఏవీ లేవన్నారు.

పన్నెండేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నారని, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ తెలంగాణను పాలించిందని, కానీ వారు చేసిందేమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే మోరీని తీయడానికి మోదీ వస్తారా? బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు. తాము రెండేళ్లలోనే ఎన్నో పనులు చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, పదేళ్లు ఇవ్వని రేషన్ కార్డులను ఇచ్చామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. మరోమారు కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. తమకు ఓటు వేస్తే అభివృద్ధి పూచీ మాదే అన్నారు.

**తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం, కవిత అంశాలపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికరంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యవహారమని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. కానీ తెలంగాణలోని అన్ని దేవాలయాలలో విజయ డెయిరీ నెయ్యినే ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం గురించి కూడా ఆయన మాట్లాడారు. కవిత జైలుకు వెళితే కేటీఆర్, హరీశ్ రావు ముఖ్యమంత్రి అవుదామని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మన ఇంటి బిడ్డను బాగా చూసుకుంటే ఏ సమస్య ఉండదని అన్నారు. ఇంటి సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. కలిసి సంపాదించారు, పంపకాల్లో తేడా రావడంతో ఇప్పుడు కొట్టుకుంటున్నారని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మనకు నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తాను ఏ ఎన్నికైనా సీరియస్‌గానే తీసుకుంటానని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు గురించి మాట్లాడుతూ, ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కీలక వ్యక్తి అన్నారు. అతడు 20 నెలలు విదేశాల్లో ఉన్నారని, భారత్‌కు తీసుకు రావడానికి కేంద్రం సహకరించలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావును స్వదేశానికి తీసుకు వచ్చామని అన్నారు. ఆ తర్వాతే కేసు విచారణ వేగవంతమైందని ముఖ్యమంత్రి తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి



కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వీరి తీరుతో కరీంనగర్ అవినీతిమయమయిందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్ల డీల్ చేసుకుందంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయని పొన్నం మండిపడ్డారు. ఈ పార్టీల పరస్పర అవగాహనతోనే అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. బండి సంజయ్, గంగుల కమలాకర్ తీరుతో జిల్లా అవినీతిమయంగా మారిందని అన్నారు. పదేళ్లలో కరీంనగర్ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురయిందని చెప్పారు. జిల్లా పరిధిలోని కొండగట్టు, వేములవాడ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

# ఆనాటి బంధం ఏనాటిదో

27ఏళ్ల స్నేహబంధం..

స్నేహానికి గుర్తుగా క్యాలెండర్ ఆవిష్కరణ..

1993-98 చంద్రుపట్ల స్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వకలయక..





**ఖమ్మం,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల జెడ్పీఎస్ ఎస్(1993-98) నందు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వవిద్యార్థులు సుమారు 27 సంవత్సరాల తర్వాత ఆప్యాయత,అనురాగాలతో తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు.సుమారు 60మంది విద్యార్థులు చంద్రుపట్ల మామిడితోటలో ఆహ్లాదకర వాతావరణంలో 27సంవత్సరాల తర్వాత చిన్ననాటి అల్లరి పనులను,చిలిపిచేష్టలను గుర్తు చేసుకుంటూ చిరునవ్వులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్ర మానికి ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.తమ స్నేహితులు ఏస్థితిలో ఉన్నారో,వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులుగా రైతులుగా వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. హైదరా బాద్,ఖమ్మం వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జ్ఞాపకాలను పంచుకున్నారు.గత కొద్దిరోజు లుగా తమ మిత్రులందరి ఫోటోలు సేకరించి 2026 క్యాలెండర్ ని స్నేహానికి గుర్తుగా ఆవిష్క రించుకున్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి సతీష్,జానపాటి రోజ్ వేణు,దేగల నాగేశ్వరరావు, చప్పిడి నారాయణరావు, నరసింహారావు పైళ్ళ నాగేశ్వరరావు లింగనబోయిన పుల్లారావు రామదాసు కిషోర్ కోటేశ్వరరావు, ఆంజనేయులు ప్రభాకర్ గోపాలరావు అర్జున్ రావు, గంధం రామారావు నర్సిరెడ్డి పరిగడుపు శ్రీనివాసరావు సందీప్ నరసింహారావు,జివి. రామారావు వెంకటాచారి మాధవరావు,కిషోర్, సిలార్ సాహెబ్ దేవదానం శ్రీనివాసరావు పుల్లారావు కృష్ణయ్య నాగమణి, సుమలత భూలక్ష్మి, శిరోమణి శిరీష గోవర్ధన అమరావతి తిరుమలేశ్వర, సుజాత సునీత లక్ష్మి కృష్ణకుమారి వీరయ్య, శ్రీనివాసరావు నాగరాజు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న బాల్యం.. యంత్రాలవుతున్న మనుషులు.!

**కొల్చారం,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** సాంకేతికత పెరిగి లోకం అరచేతిలోకి వచ్చిన మాట వాస్తవమే కానీ,ఆ క్రమంలోనే పాత తరం నాటి మధుర జ్ఞాపకాలు,అనుబంధాలు కనుమరుగవుతున్నాయని ఒక నివేదిక హెచ్చరిస్తోంది.ఒకప్పుడు మట్టి వాసనతో,వీధి ఆటలతో గడిచిన బాల్యం,నేడు కేవలం స్మార్ట్ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతోంది.





**-ప్రకృతికి దూరంగా నేటి తరం..**

గతంలో వర్షం వస్తే కాగితం పడవలు చేయడం, బురదలో ఆడుకోవడం వంటివి పిల్లలకు పెద్ద సంబరం.కానీ ఇప్పుడు పిల్లలు వర్షాన్ని కిటికీలోంచి చూడటానికే పరిమితమవుతున్నారు. ప్రకృతిని అనుభవించే తీరిక,అవకాశం నేటి తరానికి లేకుండా పోతోంది.

**-కంచంలో ప్రేమమెనులో పిజ్జాలు..**

వెలుగులో అప్పట్లో పచ్చడి మెతుకులైనా అమ్మమ్మ చేతి గోరుముద్దలతో పదిమంది కలిసి తినేవాళ్లం.. అందులోనే అసలైన అమృతం ఉండేది.కానీ నేటి కాలంలో ఆన్లైన్ ఆర్డర్లతో కడుపు నిండుతోంది తప్ప మనసు నిండటం లేదని వీడియో ఆవేదన వ్యక్తం చేస్తోంది.వెన్నెల కథలు వింటూ నిద్రపోయిన ఆ అనుభూతి ముందు ఏ ఏసీ కూలింగ్ సరిపోదని విశ్లేషించింది.

**-పెరిగిన సమాచారం తగ్గిన అనుబంధం..**

ఒకప్పుడు ఒక ఉత్తరం వస్తే అది ఊరంతా కలిసి చదివేవారు.అందులో ఎమోషన్ ఉండేది నేడు వాట్సాప్ సందేశాలు క్షణాల్లో చేరుతున్నాయి కానీ, అందులో ప్రాణం ఉండటం లేదు.దూరం తగ్గినా మనసుల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి.

**-మనోధైర్యం లోపిస్తోంది..**

నాడు గురువులు దండించినా,దెబ్బలు తగిలినా అది పిల్లల్లో క్రమశిక్షణను,ధైర్యాన్ని పెంచేది.కానీ వీడియో గేమ్స్ లో గెలుపోటములకు అలవాటు పడిన నేటి తరం,నిజ జీవితంలో చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేక కుప్పకూలిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తులు సంపాదించే క్రమంలో మనం మానవత్వాన్ని, బంధాలను కోల్పోతున్నాం.ఇప్పటికైనా మించిపోయింది లేదు,సెలవుల్లోనైనా పిల్లలను ఊర్లకు తీసుకెళ్లి మట్టిని తాకనివ్వండి.మనుషులతో కలవనివ్వండి. ఎందుకంటే బాల్యం ఒక్కసారే వస్తుంది,అది మిస్ అయితే మళ్ళీ తిరిగి రాదు.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవనం శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**రూ.62 లక్షలతో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అదనపు భవన్ నిర్మాణం..**

**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ లో ముదిరాజ్ సంఘం అదనపు భవనం నిర్మాణానికి కార్పొరేటర్ రజితపర మేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ముదిరాజులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఇతర అన్ని రంగాలలోనూ రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. ముదిరాజులు అభివృద్ధికి, సంక్షేమాని కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ముదిరాజ్ సంఘం కోసం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి సైతం బీసీలకు పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ అంజయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు మంద చంద్రశేఖర్ ముదిరాజ్ జనరల్ సెక్రెటరీ తలారి వినయ్ కుమార్ ముదిరాజ్,ట్రెజరర్ ఈగ శేఖర్ ముదిరాజ్ రంగుల సెక్రెటరీ ఈగ బాబు ముదిరాజ్ బోరంపేట రాము ముదిరాజ్,జాయింట్ సెక్రెటరీ తీగదయాకర్ ముదిరాజ్,సాంస్కృతిక కార్యదర్శి కావాలి రాముముదిరాజ్,కమిటీ సభ్యులు పిట్టల సాయిలు ముదిరాజు,కరుణాకర్ ముదిరాజ్, తీగ హను మంతు ముదిరాజ్ సలహాదారులు బోరంపేట రమేష్ ముదిరాజ్,ఈగ ఈశ్వరయ్య ముదిరాజ్ తలారి వెంకటేష్ ముదిరాజ్ కొక్కొండ జగన్ ముదిరాజ్ ముదిరాజ్ సభ్యులు తలారి దానయ్య



ముదిరాజ్ తలారి వెంకటేష్ ముదిరాజు,తలారి నర్సింగ్ రావు బోరంపేట రవి ముదిరాజ్ మహంకాళి రాజు ముదిరాజ్,తలారి జాంగిర్ ముదిరాజ్, ఈగ శ్రీనివాస్ ముదిరాజ్,తలారి వెంకటేష్ ముదిరాజ్ ఈగ లక్ష్మణ్ ముదిరాజ్, తలారి విజయ్ ముదిరాజ్ కస్తూరి లక్ష్మణ్ ముదిరాజ్,కావాలి హరి ముదిరాజ్ మామిండ్ల బాలరాజు ముదిరాజ్ అరటికాయల మల్లేష్ ముదిరాజ్,కాయల చందు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..**



**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ఫిబ్రవరి 12న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఉప్పల్ పారిశ్రామిక వాడలో సోమవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ఐఎన్టియుసి నాయకులు ప్రకాష్ రెడ్డి సిఐటియు నాయకులు జే.వెంకన్న,వెంకటేష్,ఊర్మిళ,స్వామి,వై. వెంకటేశ్వర్లు అంజి,సయ్యద్ జిలాని,ఏఐటీయూసీ నాయకులు పరమేష్ జగ్గారెడ్డి బి.ఆర్.టి.యు నాయకులు సైదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు.కేంద్రం తీసు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు.

## గ్రామంలో ఆడబిడ్డకు జన్మనిస్తే మన ఇంటి మహాలక్ష్మి కానుకగా రూ.5వేల ఆర్థిక సాయం..

**గ్రామ సర్పంచ్ వొజ్జ కనకరాజు**



**నిజాంపేట,ఫిబ్రవరి9(సూర్యరేఖ)** ఆడపిల్ల పుడితే భారంగా భావించే ఈ రోజుల్లో ఆడబిడ్డ పుట్టిన కుటుంబానికి మన ఇంటి మహాలక్ష్మి కానుకగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామ సర్పంచ్ కనకరాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలకు ఇచ్చినటు వంటి మాటకు కట్టుబడి ఉండి గ్రామంలో ఆడబిడ్డ పుట్టిన కుటుంబానికి మహాలక్ష్మి కానుకగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్న మాట నిలబెట్టుకున్నారు.గ్రామంలో ఆడబిడ్డ జన్మించిన కుటుంబానికి అండగా ఉంటామని భవిష్యత్ తరానికి స్త్రీల యొక్క పాత్ర ఎంతో అవసరం అన్నారు.ఆడబిడ్డ పుడితే భారం కాదు బంగారు భవిష్యత్తుకు పునాది అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్,గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,ఎసిడిసి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ మంగ,వార్డు సభ్యులు నవీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 12 వార్డులు గెలుపే లక్ష్యం..

**ఎమ్మెల్యే మదన్మోహన్.**



**సదాశవనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**ఎల్లారెడ్డి పట్టణంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ శెట్కర్,తో పాటు పత్రిక సమావేశం నిర్వహించారు.పత్రిక సమావేశంలో ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ...ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపల్ వార్డ్ లో 12వార్డులు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ప్రతి వార్డులో సీసీ రోడ్లు,మురికికాలువలు,విధిదీపాలు,పార్క్ లు,వంటి అభివృద్ధి పనులు ఎన్నో చేపట్టాం అని అన్నారు. ఎంపీగా ఎల్లారెడ్డి పట్టణానికి,నా సేవలు పూర్తిగా ఉంటాయని ఎంపీ నిధులతో అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ. ఎల్లారెడ్డి పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బస్టాండ్ పునర్నిర్మాణం మరియు,పెద్ద చెరువు కట్టమీద మినీ ట్యాంక్ అభివృద్ధి,పార్క్ ఇంటి గ్రేటెడ్ మోడల్ పాఠశాల,రూ.200 కోట్ల నిధులతో మంజూరు చేశాం అని అన్నారు.మున్సిపల్ పట్టణంలో ఇంకా అభివృద్ధి చేసేది ఎంతో ఉన్నది అని కచ్చితంగా 12 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎల్లారెడ్డి అభివృద్ధి ప్రజలు పట్టం కట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు




**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం జరుగుతున్నాయి. సోమవారం డివిజన్‌లోని వివిధ బస్తీలలో పలు ముఖ్యమైన అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చివరి శ్వాస వరకు డివిజన్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని రామంతపూర్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బాలకృష్ణనగర్ భూలక్ష్మమ్మ గుడి వీధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రగతినగర్లో రూ.55 లక్షలతో మూడు పార్కుల అభివృద్ధి రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,ఇంద్రనగర్ జెండా నుండి మిర్చి బండి వరకు రహదారి అభివృద్ధి పనులు రామ్ శంకర్ నగర్ వీధినెం.4లో రూ.35 లక్షలతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన తర్వాత ప్రాంతీయ ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడి,జీవన ప్రమాణాలు పెరుగుతాయని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంకురి కుమారస్వామి,వేముల తిరుపతయ్య,ఇలిటం నరసింహారెడ్డి,కందకట్ల దయాకర్ రెడ్డి,సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి,ఎండి జాంగిర్,ఆరోజు కృష్ణమూర్తి,అనిల్ కుమార్ దానయ్య కొండా కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ,అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ కురుమ సంఘం భవనం ప్రారంభించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

## రూ.30 లక్షలతో ఉప్పల్ కురుమ సంఘం అదనపు భవన్ నిర్మాణం




**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ లో కురుమ సంఘం అదనపు భవనంను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కురుమలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా,ఇతర అన్ని రంగాలలోనూ రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కురుమల అభివృద్ధికి,సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు,కురుమ సంఘం కోసం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి సైతం బీసీలకు పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,రాష్ట్ర కార్యదర్శి గౌరిగే మల్లేష్ కురుమ,ముఖ్య సలదారులు గౌరిగే రమేష్ కురుమ,జన్ని రఘు కురుమ,గౌరిగే ఐలయ్య కురుమ,జోన్ కార్యదర్శి కోంద్ర హనుమంతు కురుమ,జోన్ ఉపాధ్యక్షులు గౌరిగే పెద్ద మల్లేష్ కురుమ,ఉప్పల్ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,సల్లా ప్రభాకర్ రెడ్డి,గౌరిగే బాల మహేష్ చంద్ర కురుమ,బట్కిరి బీరప్ప ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మోటె నరసింహ కురుమ,కొల్లు ఐలయ్య కురుమ,గౌరిగే మహేష్ కురుమ,జన్ని వెంకటేష్ కురుమ,కంకల ఎలేందర్ కురుమ,గౌరిగే నరసింహా కురుమ బట్కిరి ధన్ సాగర్ కురుమ, గోరిగే వెంకటేష్ కురుమ,కోసిక సత్యనారాయణకురుమ బట్కిరి చంద్రశేఖర్ కురుమ,శాగ రాములు కురుమ,కరికే నాగరాజ్ కురుమ,కరికే మహేష్ కురుమ,బట్కిరి కుమార్ కురుమ,మహిళా అధ్యక్షురాలు బట్కిరి మంజుల కురుమ,గౌరిగే నాగమణి కురుమ బండారి మంజుల కురుమ,కేమిడి ఇందిర కురుమ నర్రి మహేందర్ కురుమ,బాలం ఐలేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి12దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి




**బెల్లంపల్లి,ఫిబ్రవరి 09(సూర్యరేఖ)** ఫిబ్రవరి 12న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం గోలేటి పనిముట్లశాల, గోలేటి ప్రధాన కార్యాలయం వద్ద కార్మికులను కలిసి సమ్మెకు మద్దతు కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలు,కార్మికుల హక్కులకు విరుద్ధంగా ఉండి ఉద్యోగ భద్రత,వేతన భద్రతపై ప్రభావం చూపుతాయని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ బొగ్గు పరిశ్రమపై కూడా అదే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో గని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు శివారెడ్డి భోగె రవీందర్, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మనీరామ్ సింగ్, జి.దుర్గయ్య ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా,జిల్లా కన్వీనర్ బండారి తిరుపతి,అంబాల మహేందర్,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎన్నాం శంకర్ బెల్లంపల్లి ప్రాంత బాధ్యులు,నీరటి రాజన్న టీఎస్‌యూఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు ఎం.పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతుకు గాయాలు గ్రామస్తుల ధర్నా




**నిజాంపేట,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఒక రైతు ప్రాణాల మీదకు తెచ్చింది.ఈ మేరకు నిజాంపేట మండలం రజాక్‌పల్లి గ్రామానికి చెందిన వజ్జా పరశురాములు విద్యుత్తు షాక్‌కు గురవ్వడంతో రెండు చేతులు కాలిపోయాయి. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించక పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించారు. బాధితుడికి న్యాయం చేసే వరకు కదిలేది లేదని తెగేసి చెప్పడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి వారిని శాంతింప జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకై ఎల్ సి ఇవ్వమని ఎన్నిసార్లు విద్యుత్ లైన్ మేన్ కు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని రైతుల ఆరోపించారు. ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు స్వయంగా గ్రామస్తులు చేపట్టడంతో ప్రమాదవశాత్తు రైతు పరశురాములకు తీవ్ర గాయాలయ్యాయి.గాయాలైన వ్యక్తిని విద్యుత్ అధికారులు పరామర్శించడంతో గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ షాక్ గురైన కుటుంబాన్ని విద్యుత్ అధికారులు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కొమురయ్య, కనకరాజు, స్వామి,సత్యనారాయణ మహంకాళి గుట్టయ్య పరశురాములు నర్సింలు మల్లేశం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



**నిజాంపేట,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఇందులో ప్రధానోపాధ్యాయులుగా ఎండి ఇర్ఫాన్,ఎంఈఓగా తిలక్,డీఈఓగాసౌమ్య,జెడ్పి సీఈఓగాపావని,కలెక్టర్ గా చరణ్ గౌడ్,బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులుగా తమ విధులను చక్కగా నిర్వర్తించి పాఠ్య బోధన చేశారు. తదనంతరం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి యాదగిరి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్,సుచరితరాణి,శ్రీనివాసచారి, దేవయ్య,వెంకటస్వామి శ్రీనివాస్ రజిత,ప్రవీణ్, వందన,శిరీష,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## నందగోకుల్ లో గ్రామైక్య భవనానికి భూమిపూజ..



**నిజాంపేట,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో సోమవారం గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఏపీఎం అశోక్,ఎంపీడీవో రాజిరెడ్డి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ప్రభుత్వం మహిళా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని,అందులో భాగంగానే ఈ భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపీఓ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి,సీసీలు వెంకటరాజ్యం అమృత, రవీందర్,గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి,వివోఏ మంగ, గ్రామస్తులు బాలరెడ్డి, కృష్ణ యాదగిరి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో ఉపాధిహామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద100 రోజుల పనులను గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వందరోజుల కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఉపాధి హామీ పథకం కేటాయిందని,గ్రామస్తులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ఆధ్వర్యంలో పద్యలీల గానహేల కార్యక్రమం..




**చెన్నూర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా సీఎంఆర్ కాంప్లెక్స్ సుచిత్ర ఇన్ సెల్లార్ లో ఆదివారం"సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ"ఆధ్వర్యంలో "పద్యలీల గానహేల"కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు పొనకంటి దక్షిణామూర్తిచే విలక్షణ సాంప్రదాయ లలిత, జానపద,సినీ,గేయ,శాస్త్రీయ,పద్య రాగావధాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సాహిత్య కళా పిపాసకులు కవులు కళాకారులు సాహితీ కళాపోషకులు అభిమానులు హితులు, సన్నిహితులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశంగౌడ్,ప్రచార కార్యదర్శి నోముల చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్లో రూ.4.66 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**నాచారం డివిజన్లో రూ.4.66 కోట్ల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాచారం డివిజన్,హెచ్ఎంటినగర్ డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు.హెచ్ఎంటినగర్ లో 70 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారితో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,హెచ్ఎంటినగర్ పెద్ద చెరువును సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును రూ.30 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.తద్వారా నాచారంలో దోమల సమస్యకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ. సూరజ్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, నాచారంలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు,బారాస నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్టియు రాష్ట్ర స్థాయి సమ్మె పోస్టర్ ఆవిష్కరణ..



**మేడ్చల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం కార్పోరేటర్ లాభాల కోసమే ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని మేడ్చల్ జిల్లా బిఆర్టియు అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్,లకు వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయిలో ఈనెల 12న నిర్వహించబోయే సమ్మెవాల్ పోస్టర్ ను సోమవారం మేడ్చల్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ...ఈ నెల 12న జరిగే రాష్ట్ర స్థాయి సమ్మెను కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల దయానంద్,నితిన్,సాయికిరణ్,షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్,శ్రీనాథ్ భీమునాయుడు ప్రభాకర్, అన్నపురాజు సాయి ఎండి ఇంతి యాజ్ ఎండి రియాజుద్దీన్,మల్లేష్,అరణ్య మాలిక్ విశ్వనాథ్, జివి. రాజు,రాణి ఇంజన్ వాల్స్ లిమిటెడ్ జనరల్ సెక్రెటరీ నరసింహచారి సిహెచ్. ప్రసాదరావు,వాసుదేవరావు, కె.కిషోర్ పి.వినోద్ ఎల్.ప్రసాద్ జజే వెంకటరమణ పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామపంచాయతీలో గ్రామసభ..

**సమ్మర్ యాక్షన్ ప్లాన్పై ప్రత్యేక చర్చ..**



**చెన్నూర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని ధర్మారం గ్రామపంచాయతీలో సోమవారం గ్రామసభను నిర్వహించారు.ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశం సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం రాబోయే వేసవి కాలంలో గ్రామంలో తలెత్తే నీటి సమస్యలు మరియు పరిశుభ్రత అంశాలపై ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సరఫరా,నీటి వనరుల పరిరక్షణ పారిశుధ్య నిర్వహణ,పరిసరాల పరిశుభ్రతపై చర్చించారు.వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణిదీపక్,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,వార్డు సభ్యులు దాసరి నరెందర్,ఉప సర్పంచ్ శ్రుతి,ఎల్లారం,బన్నక, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు



**వెల్దుర్తి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య పర్యవేక్షణలో తూప్రాన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీత, సహాయకులు జి.వీర్ కుమార్,ల ఆధ్వర్యంలో పాఠశాలలో 6తరగతి నుండి 10తరగతి వరకు చదువుకునే సుమారు 400మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సుమారు 50మంది విద్యార్థులకు దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి త్వరలోనే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులు తమ నివసించే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు స్నానం చేయడం,భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు,నరసింహా రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శేరీల గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర





**బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు..**

**వెల్దుర్తి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** వెల్దుర్తి మండలంలోని శేరీల గ్రామంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ప్రతి ఏటా మల్లన్న జాతరను కురుమ కులస్తులు ఘనంగా నిర్వహిస్తుంటారు.ఇందులో భాగంగా సోమవారం గ్రామంలోని మల్లన్న ఆలయం ఆవరణలో గ్రామానికి చెందిన కురుమ కులస్తులు మల్లన్న జాతరను ఘనంగా ప్రారంభించారు.మొదటిరోజు మల్లన్నకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అగ్నిగుండం ఏర్పాటుచేసి అందులో నుండి భక్తులు దాటి నడిచారు.ఈ జాతరలో పోతరాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. జాతరను తిలకించడానికి గ్రామ నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ పరిసర ప్రాంతాలు శివ నామస్మరణతో మారుమోగాయి.ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బీరప్పగడ్డలో రోడ్ల సమస్యపై జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసిన బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్



**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ లో రోడ్ల దుస్థితిపై బీజేపీ యువ నాయకుడు బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ జీహెచ్ఎంసీ అధికారుల కు ఫిర్యాదు సమర్పించారు.డివిజన్ పరిధిలోని ఉన్న ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్న స్థితిలో ఉండడం మరియు కొన్ని చోట్ల అసంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాచకొండ శివకుమార్ రోడ్ల దుస్థితి కారణంగా స్థానిక ప్రజలు రోజువారీ రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నీరు నిల్వ ఉండటం వల్ల పరిశుభ్రత సమస్యలు ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని చెప్పారు.ప్రత్యేకంగా పిల్లలు,వృద్ధులు,మహిళలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు.స్థానిక ప్రజల తరపున జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి రోడ్లను మంజూరు చేసి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.ప్రజా సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ,ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాచకొండ శివకుమార్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఎల్లగొని పద్మమ్మ, ఎంకె వరమ్మ నాగిళ్ల శ్రీనివాస్,బలం బీరప్ప,మద్దూర్ బిచ్చిరెడ్డి కానుకుంట్ల కార్తీక్ రెడ్డి,రాజు పవన్,చరణ్, పాల్గొన్నారు.

## నిజాంపేట విద్యార్థుల విహార యాత్ర



**నిజాంపేట, ఫిబ్రవరి9 (సూర్య రేఖ)** మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సోమవారం విహారయాత్రకు వెళ్ళమని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విహారయాత్రలో వరంగల్ కాకతీయ తోరణం,రామప్ప దేవాలయం, వివిధ పుణ్య క్షేత్రాలకు పాఠశాల విద్యార్థులకు చూపించామన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞాన విహార యాత్ర వారికి అనుభూతి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్, శ్రీలత బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో ధన్వాడ కస్తూర్బా పాఠశాల విద్యార్థుల ప్రతిభ..



**ధన్వాడ,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు.రాష్ట్రస్థాయిలో జరిగిన రెజ్లింగ్ పోటీలో ధన్వాడ విద్యార్థులు 6మంది గోల్డ్ మెడల్ సాధించారు అండర్ 15రెజ్లింగ్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ ఘనపరిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు కే.శిరీష,ఆర్ నందిని,ఆర్.శిరీష,పి.వైశాలి, సీతామహాలక్ష్మి,మౌనికలు రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఒకే పాఠశాల నుంచి ఆరు మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గురుకుల పాఠశాల ఎస్ఓ కల్పన రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రవికుమార్,క్రీడాకారులను అభినందించి జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించండి..

**పిడమర్తి రవి**



**ఖమ్మం,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**ఈనెల11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మున్సిపాలిటీ కల్లూరు మున్సిపాలిటీలో పోటీ చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ...వివిధ పార్టీలు మారుతూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సండ్ర వెంకటవీరయ్య తరపునిలబడ్డ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బొక్కల గడ్డచంద్రశేఖర్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం..



**కామారెడ్డి,ఫిబ్రవరి09 (సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 46వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే కన్నయ్య ప్రచారం నిర్వహించారు.గడచిన ఐదేళ్లలో కాలనీ అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని మరోసారి గెలిపిస్తే కామారెడ్డి మున్సిపల్ లో గల 46వ వార్డును నెంబర్ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సహకారంతో కాలనీ అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఇంటింట ప్రచారం నిర్వహించిన కన్నయ్యకు కాలనీవాసులు బ్రహ్మరథం పట్టారు.

# ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మెగా స్నాతకోత్సవం










**అంతర్జాతీయ వ్యవసాయ నిపుణులు ప్రభు పింగళికి గౌరవ డాక్టరేట్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెండింగ్ లో ఉన్న 56,57,58 స్నాతకోత్సవాలని సంయుక్తంగా సోమవారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం క్రీడా మైదానం లో నిర్వహించారు.ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన మెగా స్నాతకోత్సవం ఘనంగా జరిగింది.ఈ మెగా స్నాతకోత్సవంలో 2135 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి,480 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి,129 మందికి పీహెచ్ డీ పట్టాలు అందచేశారు.అదే విధంగా ఆరుగురు పీహెచ్ డీ అభ్యర్థులకి,26మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి,64 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి బంగారు పతకాలు అందచేశారు.స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేసిన అంతర్జాతీయ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ ప్రభు పింగళికి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.తొలుత ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తన స్నాతకోత్సవ నివేదికని సమర్పించారు.బోధన, పరిశోధన,విస్తరణ అంశాలలో విశ్వవిద్యాలయం అనేక చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుందని తెలిపారు.తొలిసారిగా వ్యవసాయ కూలీల పిల్లలకి యూజీ కోర్సుల్లో 15శాతం సీట్లు ప్రత్యేకంగా కేటాయించామన్నారు.అలాగే ప్రత్యేక కోటా సీట్ల ఫీజుని రూ.10లక్షల నుంచి రూ.5 లక్షలకి తగ్గించినట్లు తెలిపారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా1200 గ్రామాల్లోకి వెళ్లి లక్షా 20 వేలమంది రైతులని నేరుగా కలిసామని జానయ్య వివరించారు.నూతనంగా కొడంగల్,నిజామాబాద్, హుజూర్ నగర్ లలో వ్యవసాయ కళాశాలలని ప్రారంభించామన్నారు. వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ సహా అనేక అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేస్తున్నామన్నారు.ఈ అన్ని చర్యల వల్ల విశ్వవిద్యాలయం ర్యాంక్ 37నుంచి24కు పెరిగిందని జానయ్య ప్రకటించారు.ఐకార్,రాష్ట్ర ప్రభుత్వాల నిరంతర సహకారంతో విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థానానికి తీసుకుని వెళ్ళడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.తన చిరకాల మిత్రుడు,అత్యంత ప్రతిభాశాలి జానయ్య నేత్రత్వంలో విశ్వవిద్యాలయం మంచి ప్రగతి సాధిస్తోందని ముఖ్యఅతిధి,టాటా-కార్నెల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్ డైరెక్టర్ ప్రభుపింగళి అభినందించారు.1960లలో ఆహార కొరత ఎదుర్కొన్న భారతదేశం హరిత విప్లవం వల్ల నేడు ఆహార ఉత్పత్తులని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని ఆయన వివరించారు.కాకపోతే పప్పు దాన్యాలు,తృణ దాన్యాల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామన్నారు.దాని కారణంగా అధిక సంఖ్యాక ప్రజలలో పోష్టికాహార లోపం ఉందని అన్నారు.అదే విధంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజల ఆహార అలవాట్లలో అనేక మార్పులు వచ్చాయని పాశ్చాత్యుల ఆహారపు అలవాట్లు మన వారికీ అలవడుతున్నాయని ప్రభు పింగళి వివరించారు. అదే విధంగా కోవిడ్ తర్వాత డిజిటలీకరణ కారణంగా వివిధ యాప్ ల ద్వారా ఇంటి వద్దకే ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో సాగు పద్ధతులు,పంటల సరళి,విధానాలు మార్చాల్సిన అవసరం ఉందని ప్రభుపింగళి పేర్కొన్నారు.అదే విధంగా అదునాతన టెక్నాలజీలు,డిజిటల్ విధానాలని విస్తరణ సేవలని సన్న,చిన్నకారు రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.పంటల వైవిధ్యకీరణకి తోడ్పడే విధంగా వ్యవసాయ విధానాలు రూపొందించాలని ప్రభుపింగళి సూచించారు.రవాణా,మార్కెటింగ్ వ్యవస్థ,నిల్వ సదుపాయాలలో ప్రభుత్వ,ప్రయివేటు పెట్టుబడులు అధికంకావాలన్నారు. వినియోగదారుల ఆహారపు అలవాట్లకి అనుగుణంగానూ,ప్రజలకి పౌష్టికాహార భద్రత అందించే విధం గానూ ప్రణాళికలు ఉండాలని ప్రభు పింగళి అభిప్రాయ పడ్డారు.

**-బంగారు పతకాలు ప్రధానం..**

వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 56,57,58 సంయుక్త స్నాతకోత్సవంలో 64మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి,26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి,ఆరుగురు పీహెచ్ డీలకు బంగారు పతకాలు అందచేశారు.56వ స్నాతకోత్సవానికి సంబంధించి బీటెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) విద్యార్థిని గన్నేరపు నవ్య ఆరు బంగారు పతకాలు సాధించింది.అలాగే 58వ స్నాతకోత్సవానికి సంబంధించిన బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) విద్యార్థిని స్నేహలత ఏడు బంగారు పతకాలని సాధించింది. బీఎస్సీ(అగ్రికల్చర్ )విద్యార్థిని మారం సంజన 5బంగారు పతకాలు సాధించింది.

## బాలుడి ప్రాణం తీసిన గాలిపటం..

**కాలుజారి షెడ్డు పైనుండి కింద పడ్డ బాలుడు**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** అభం శుభం ఎరుగని ఓ చిన్నారి ప్రాణాలను గాలిపటం బలితీసుకుంది.ఈ హృదయ విదారక సంఘటన సోమవారం ఉదయం మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై విశ్వనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాలకు చెందిన మహేందర్,సుజాతలు బతుకుతెరువు కోసం కాటేదాన్ పారిశ్రామిక వాళ్లకు వలస వచ్చారు. పారిశ్రామిక వాడలోని సాయిబాబానగర్ లో నివాసం ఉంటున్నారు.మహేందర్ కుమారుడు హేమంత్ (10)ఆరవ తరగతి చదువుతున్నాడు. సరదాగా ఉదయం ఏడు గంటల ప్రాంతంలో ఇంటిపైన గాలిపటం ఎగరవేసేందుకు హేమంత్ వెళ్ళాడు.ఇంటి పక్కనే ఉన్న మరో రేకుల షెడ్డు పైకి వెళ్లాడు.వెలుతురు కోసం పెట్టిన రేకు విరిగిపోవడంతో హేమంత్ షెడ్డు పైనుంచి కింద పడిపోయాడు.దీంతో హేమంత్ తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హేమంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెదక్ లో బిజెపి జెండా ఎగరవేయడం కాయం

**వెల్దుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పడిగే దాస్ మాజీ ఉపసర్పంచ్ కర్రే వెంకటేశం**



**వెల్దుర్తి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించి మెదక్ లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని బిజెపి వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగే దాస్,వెల్దుర్తి మాజీ ఉపసర్పంచ్ కర్రే వెంకటేశం,లు అన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ గా భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి వారే నవనీతకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.కనుక మెదక్ పట్టణంలో భాజపా బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొంది మెదక్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు,కార్యకర్తలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా ప్రోత్సహించడం

**ప్రాణాలు కాపాడితే 'రహవీర్'అవార్డు..**
**ప్రభుత్వం నుంచి రూ.25వేల ప్రోత్సాహం..**
**రవాణాశాఖ వెల్లడి**




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 09 (సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన 'రహవీర్' పథకాన్ని రాష్ట్రంలో సమర్థంగా అమలు చేయనున్నట్టు రవాణాశాఖ ఓప్రకటనలో తెలిపింది.ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసి ప్రాణాలు కాపాడిన పౌరులను'గుడ్ సమారిటన్'గా (రోడ్డు ప్రమాదాల వల్ల కష్టాల్లో ఉన్నవారికి స్వచ్ఛందంగా నిస్వార్థంగా సహాయం అందించే వారుగా)గుర్తించి రూ.25వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రభుత్వ ప్రశంసాపత్రం అందిస్తామని వెల్లడించింది.వారిని 'రహవీర్'తో కూడా సత్కరిస్తామని తెలిపింది.రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా ప్రోత్సహించడం, పౌరులు భయపడకుండా సహాయం చేసే వాతావరణం కల్పించడం,గుడ్ సమారిటన్లకు చట్టపరమైన రక్షణ కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని రవాణాశాఖ పేర్కొన్నది.ఈ పథకంపై జిల్లా కమిటీ ఏర్పాటు,ఎంపిక విధానంతోపాటు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశామని రవాణాశాఖ ఓ ప్రకటనలో వెలువరించింది

## మహిళతో అసభ్యకరంగా వ్యవహరించిన ఆటో డ్రైవర్,కు 3రోజుల జైలు శిక్ష..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 09(సూర్యరేఖ)** కూల్సుంమ్ పూరా పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పెట్టీ కేసులో ఓ వ్యక్తిని హైద రాబాద్ సిటీ న్యాయస్థానం దోషి గా నిర్ధారించి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించబడింది. వివారాల్లోకి వెళితే...పూల్ బాగ్ ప్రాంతానికి చెందిన సయ్యద్ షర్ఫుద్దీన్ కుమారుడు సైయ్యద్ అమన్ (24)వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా కొనసాగుతున్నాడు. అతని ఆటోలో ఓ మహిళ ఎక్కింది. ఆటో డ్రైవర్ సైయ్యద్ అమన్ ఆమెతో అసభ్యకరంగా వ్యవహరించారు.ఆమె ఆటో డ్రైవర్ పై కుల్సుంపురా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఇన్స్పెక్టర్ ఎ.రాములు ఆదేశాల మేరకు కుల్సుంపురా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రాజేశ్వర్,మార్నింగ్ కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ కె.నరేష్,తో కలసి నిందితున్ని నాంపల్లిలోని 4వ స్పెషల్ జ్యుడికల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా మేజిస్ట్రేట్ ఎం.స్వామి నిందితున్ని దోషిగా నిర్ధారించి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఎ.రాములు ఓ ప్రకటనలో తెలిపారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్యతో గురుజుల వెంకటేష్ శివదీక్ష గురుస్వామికి హారతి,పూజలు..






**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలోని శివ దీక్ష స్వాములు ప్రభు పూజారి గురుస్వామి,కొండన్నగురుస్వామి బృందం ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భాగంగా శివదీక్ష గురుస్వామి శ్రీగురుజుల వెంకటేష్ కి బట్టలు అందజేసి,భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దివ్యతో హారతి ఇచ్చి పాదపూజలు జరిపారు.ఈ పూజ కార్యక్రమంలో శివకుమార్ గురుస్వామి,అంజి గురుస్వామి,రమేష్ గురుస్వామి,రామకృష్ణ స్వామి, నాగరాజ్ స్వామి,శ్రీకాంత్ సామి తదితర శివదీక్ష స్వాములు అందరు కలిసి గురుస్వామి పాదపూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు.

## తాగుడుకు బానిసైన వ్యక్తి అనారోగ్యంతో మృతి..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**తాగుడుకు బానిసైన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై పైడినాయుడు తెలిపిన వివరాల ప్రకారం. పద్మశాలిపురంలో నివాసం ఉండే బావండ్ల వెంకటేష్ (51), రుక్మిణిలు దంపతులు.వీరికి ఓ అబ్బాయి,ఓ అమ్మాయి సంతానం ఉన్నారు.వెంకటేష్ హైటెక్ సిటీలో హౌస్ కీపింగ్ పనిచేస్తున్నాడు.ఈమధ్య తరచూ మద్యం సేవిస్తూ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.మోతాదుకు మించి మద్యం తాగుతుండడంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన వెంకటేష్ సోమవారం ఉదయం లక్ష్మిగూడ కట్టమైసమ్మ దేవాలయం వద్ద అపస్మారక స్థితిలో కనిపించాడు.స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంకటేష్ ను పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కాటేదాన్ లో విద్యుత్తు లేని ప్రాంతాలు..



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి09(సూర్యరేఖ)** కాటేదాన్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడానికి మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. ఉదయం11:00 గంటల నుండి సాయంత్రం16:00 గంటల వరకు దుర్గానగర్,కల్లు కాంపౌండ్,దుర్గా హిల్స్,నాగమలై వెంచర్, దుర్గామాత ఆలయ ప్రాంతం,అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంతం శాంతినగర్,గణేష్ నగర్, పయనీర్ పాఠశాల,గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాల, విజయ్ సేల్స్,న్యూమెఫిల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

సూర్య



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం







**కాంగ్రెస్ పార్టీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి..**
**బారాస జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పట్టణంలో ఏమీ లేదని,గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే చేసిన పనులు తప్ప కొత్తగా ఏమి జరగలేదని,వార్డులు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులతో సాధ్యమవుతుందని,వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భారతీయ రాష్ట్ర సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాజీ చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్రంలో అమలు గాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు.బీఆర్ఎస్ అభ్యర్థులు సొంతంగా ఏర్పాటుచేసిన మేనిఫెస్టో కూడా అందరికీ నచ్చేలా సంతృప్తిగా ఉందని వీరిని కౌన్సిలర్,గా గెలిపిస్తే వార్డుకు మంచి రోజులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంక్షేమ పథకం పక్కాగా అమలు అయ్యేవి అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యడానికి ఇప్పటివరకు మీనమేషాలు లెక్కిస్తుందన్నారు.గత రెండు సం, కాంగ్రెస్ పాలనలో రైతులు,మహిళలు నిరుద్యోగులు యువకులు,సింగరేణి కార్మికులు అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500,4 వేల పెన్షన్,డబుల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇళ్ళు,వంటివి అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. క్యాతనపల్లిలో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని, నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మంత్రి వివేక్ హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.ఇచ్చిన హామీలు అమలు చేయక అవినీతిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏమైనా కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.గతంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ హయాంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని పట్టణం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు బిఆర్ఎస్ సీపీఐ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.వార్డు సభ్యులకు ఏ చిన్న సమస్య వచ్చిన అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీకి బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,బిఆర్ఎస్ చెన్నూర్ నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు గా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు,సీపీఐ అభ్యర్థులు,పార్టీ నాయకులు కార్యకర్తలు,పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా







**శంషాబాద్ మండలం పాల్మకూల్ గ్రామంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా అని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు నిర్వహించేలా చూస్తున్నామని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాల్మకూల గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామంలోని మహిళా సంఘాలు,స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన రూ.15 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖానా భవనానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,మహిళా సంఘాల బలోపేతానికి ఈ వీఓ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, ఎంపీడీఓ,వార్డ్ సభ్యులు ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెపటైటిస్-బి వ్యాధి నివారణకు టీకా తప్పనిసరి





**రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ప్రాణాంతకమైన హెపటైటిస్బివ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ టీకా తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి పిలుపునిచ్చారు.సోమవారం మైలార్ దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెపటైటిస్-బి టీకాకరణ కార్యక్రమాన్ని ఆమె అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ...కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణమైన హెపటైటిస్-బిని టీకా ద్వారా సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు,పరిసర ప్రాంత ప్రజలకు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.డీఐఓ డాక్టర్ శిబా మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా టీకాకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రేఖ,డాక్టర్ సుబ్రమణ్యం హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు కేశవ్,సాజ్జిద్ ఎస్‌యూవో నారాయణ సీహెచ్ఓ కేజియా పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని ఎంఎల్‌హెచ్‌పీలు సూపర్వైజర్లు సురేఖ రాజేష్ ఎస్టీఎల్ఎస్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర భారతదేశం ధర్మ సత్రం కాదు,ప్రభుత్వ పథకాలను భారతదేశ పౌరులే అనుభవించాలి..



**వెంకటేష్ యాదవ్**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి09 (సూర్యరేఖ)**భారత దేశంలో భారతీయులే భారతదేశం వనరులను ప్రభుత్వ పథకాలను అనుభవించేలా చేయాలని తెలంగాణ భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ అక్రమంగా వచ్చి భారత భూభాగం మీద పడి ఇతరదేశాల జనులు ఎవరు ఉండకూడదు,పథకాలను అనుభవిస్తూ,దేశ సంపదను తినకూడదు అన్నారు.మా దేశం పవిత్ర భారతదేశంఅని,మా సనాతన హిందూ వైదిక ధర్మ హిందువుల పవిత్ర భారతదేశం,హిందువులది మాత్రమే అన్నారు. అన్య మతస్థులు మా పవిత్ర భారతదేశంలో ఉండటానికి ఏ ఒక్క హిందువు కూడా ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు.వేరే మతం వారికి మా పవిత్ర భారతదేశం ధర్మ సత్రం కాదని హెచ్చరించారు. అక్రమంగా నివసిస్తున్న అన్య మతస్థులు లారా వెంటనే మా పవిత్ర భారతదేశం విడిచి ఇప్పుడంటే ఇప్పుడే తక్షణం వెళ్ళిపొండని హితవు పలికారు.భారత దేశంలో ఎన్.ఆర్.సీతో పాటు యూనిఫామ్ సివిల్ కోడ్ కూడా అమలు చేయబడుతుందని,అన్యమతస్థులు భారంతదేశంలో ప్రచారం చేయడం మత మార్పిడులకు ధర్మశాల కాదు అన్నారు.

## జగిత్యాల జిల్లా జర్నలిస్టులు అక్రిడిటేషన్,ను ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం..




**కలెక్టర్ సత్యప్రసాద్**

**రాయికల్, ఫిబ్రవరి09 (సూర్యరేఖ)** జర్నలిస్టులకు అక్కడే అక్రిడిటేషన్ ఆన్లైన్ దరఖాస్తులు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరాలకు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్లో దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిట్ అక్రిడిటేషన్ ఎడ్యుకేషన్ జగిత్యాల జిల్లా చైర్మన్ కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు 28 ఫిబ్రవరితో ముగుస్తుందని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ చెప్పారు.9 ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతాయని అవసరం ఉన్న జిల్లా జర్నలిస్టులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ కోరారు.

## రాయికల్ 9వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి బత్తినిమహేశ్వరీ నాగరాజు ప్రచారం..



**రాయికల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలకు బలి అయ్యానని రాయికల్ పట్టణ కాంగ్రెస్ యువజన నాయకుడు బత్తిని నాగ రాజు అన్నారు.మున్సిపల్ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నాభార్య బత్తిని మహేశ్వరి 8వ వార్డు నుండి ఇండిపెండెంట్,గా ఎయిర్ కండిషన్ గుర్తుపై పోటి చేస్తున్నామని ఆయన తెలిపారు.నేను 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తూ యువజన రాయికల్ పట్టణశాఖ అధ్యక్షునిగా ఎదిగినానని,అది మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తూ వెళ్ళానని,ఈసారి కాంగ్రెస్ పార్టీ నన్ను మోసం చేసిందని ఆరోపించారు.ఎక్కడో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థిని రమాదేవిని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు.ఇదే విషయమై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముందు మహేశ్వరి నాగరాజు కన్నీటి పర్యశీతం అయ్యారు. మేము కాంగ్రెస్,లో గతంలో కూడా ఈ వార్డు నుండి పొడి చేసి ఓడిపోయాను,ఈసారి మళ్లీ పోటీలో ఉంటే నన్ను చావు దెబ్బ కొట్టాడని మండిపడ్డారు.ప్రజలారా మీరే ఆలోచించండి నేను మీ సేవకున్ని అన్ని వేళలో అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తాను,మన వార్డు అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా నా గుర్తు ఎయిర్ కండిషన్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని వారు కోరారు.

# ప్రధాని మోడీకి కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధి లేదు

**ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసి కేంద్రానికి కార్మిక శక్తి చూపాలి..**

**ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ప్రధాని మోడీకి కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి అన్నారు. ఫిబ్రవరి 12దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసి కేంద్రానికి కార్మికశక్తి చూపాలని ఆయన పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండలం పరిధిలో హైదర్గూడా ఎర్రబోడ లేబర్ అడ్డాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేసి కరపత్రాన్ని కార్మికులకు పంచారు.ఈ సమావేశానికి ఏఐటీయూసీ మండల నాయకురాలు కే.వాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఫిబ్రవరి12న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.లేబర్ కోడ్స్ అనేవి కార్మికుల మెడకు ఉరితాళ్లని,కార్మికోద్యమాన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన అస్త్రాలని మండిపడ్డారు.దేశంలో పెట్టుబడిదారుల లాభాలు కాపాడేందుకు కార్మికులపై దాడి చేయడమే మోడీ ప్రభుత్వ విధానమని విమర్శించారు.2022 డిసెంబర్ నాటితో పోలిస్తే 2024నాటికి సేవారంగం ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయని,దాని ప్రభావమే ఐటీ రంగంలో రిట్రెంచ్‌మెంట్లు అని తెలిపారు.ఈ సంక్షోభ దశలో లాభాలు తగ్గకూడదంటే కార్మికుల హక్కులను తొక్కేయడమే పెట్టుబడిదారుల ఏకైక మార్గమైందని అన్నారు.అందుకే లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని స్పష్టం చేశారు.మోడీ సర్కార్ చేపట్టిన వర్గదాడిలో లేబర్ కోడ్స్ కీలకమైనవని ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేశారని,మూడు రైతు నల్ల చట్టాలను దొడ్డిదారిన మళ్లీ తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విత్తన చట్టం కూడా అందులో భాగమేనని పేర్కొన్నారు.ఇది కష్టజీవులపై సాగుతున్న కసిగా దాడి అని అన్నారు.దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 సంవత్సరాల చరిత్ర ఉందని,ఏ చట్టాలు లేకముందే కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు.1948ఫ్యాక్టరీ చట్టం ద్వారా ఎనిమిది గంటల పని దినం అమలులోకి వచ్చిందని స్వతంత్ర భారతంలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ కార్మికుల నిరంతర పోరాటాల ఫలితమే తప్ప ప్రభుత్వాల బిక్ష కాదని స్పష్టం చేశారు.గుజరాత్ నుంచి ఢిల్లీకి దిగుమతి అయిన మోడీ,కొద్దిమందికి అమృతభాండం చిలికిస్తూ,కోట్లాది కష్టజీవులకు డ్రిప్ ఇరిగేషన్ విధానంలో విషాన్ని ఎక్కిస్తున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ విషాన్ని మింగి చావడం కన్నా తిరగబడడమే మన ముందున్న కర్తవ్యం అని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి,కార్మిక సంఘం నాయకులు కే.వాణి,జి. సత్యం నాగార్జునచారి కుమార్ రామచందర్ కళ్యాణిలక్ష్మి జైహింద్ చారి సలీర్ సాబీం తదితరులు పాల్గొన్నారు.

# ఖగోళ శాస్త్రం విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**
**కేజీబీవీలకు టెలిస్కోపుల పంపిణీ..**
**సైన్స్ ఉపాధ్యాయుల ఓరియంటేషన్**

**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి09(సూర్యరేఖ)** సైన్స్ బోధన పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం,పరిశీలన అలవాటు పెంచేలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునే విద్యే విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచుతుందని ప్రేరణాత్మకంగా తెలిపారు. ప్రత్యేకంగా ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ)విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీస్ ) పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు ప్రాయోగకంగా సైన్స్ నేర్పే దిశగా ఒక కీలక అడుగులో భాగంగా ఐసిఐసిఐ బ్యాంకు సౌజన్యంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నారాయణపేట జిల్లాలోని 11కేజీబీవీ పాఠశాలలకు టెలిస్కోపులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ టెలిస్కోపుల ద్వారా విద్యార్థులు చంద్రుడు, గ్రహాలు,నక్షత్రాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం పొందనున్నారనీ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆసక్తి,పరిశీలన నైపుణ్యాలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి కేజీబీవీ పాఠశాలలో ఆస్ట్రానమీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఈ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ఖగోళ శాస్త్రంపై ప్రాథమిక అవగాహనతో పాటు పరిశీలన ఆధారిత అభ్యాసం కల్పించనున్నారన్నారు.క్లబ్ కార్యకలాపాలుగా ఆకాశ పరిశీలన (స్కై అబ్సర్వేషన్),చంద్ర దశల అధ్యయనం గ్రహాల గుర్తింపు,సౌరవ్యవస్థ మోడల్ తయారీ శాస్త్రీయ ప్రయోగాలు,క్విజ్‌లు,పోస్టర్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలను నెలవారీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. అయితే ప్రతి కేజీబీవీలో ఒక ఇన్‌చార్జ సైన్స్ ఉపాధ్యాయుడిని క్లబ్ సమన్వయకర్తగా నియమించి క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయనున్నారు.జిల్లా స్థాయిలో ఈ మొత్తం కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం



మరియు సమన్వయ బాధ్యతలను జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ నోడల్ అధికారిగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీగోవిందరాజు మాట్లాడుతూ... ఆస్ట్రానమీ క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం,పరిశీలన నైపుణ్యాలు, సృజనాత్మకత,ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎస్టిఈఎం రంగాలపై ఆసక్తి మరింతగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమంతో నారాయణపేట జిల్లాలోని కేజీబీవీల్లో సైన్స్ బోధన మరింత నాణ్యంగా అనుభవాత్మకంగా మారేందుకు బలమైన పునాది పడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్ డిఎస్ఓ భానుప్రకాష్,జీసీడీఓ సంగీత ఎండీఎం కోఆర్డినేటర్ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ రోజును చీకటి అధ్యాయం (బ్లాక్ డే)గా పరిగణిస్తున్నామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.సోమవారం పార్లమెంట్ ఎదుట ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ...ఈ రోజు భారత ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని అన్నారు.స్పీకర్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అనుమతి ఇచ్చినా,బీజేపీ సభ్యులు కావాలని అడ్డంకులు సృష్టించి,భారత్‌చైనా సరిహద్దులో జరిగిన నిజాలను దేశానికి తెలియకుండా చేశారని విమర్శించారు.ప్రధాని నరేంద్రమోదీ కథనాన్ని తన నియంత్రణలో ఉంచాలని చూస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష నేత ఏం మాట్లాడాలో కూడా ఆయనే నిర్ణయించే పరిస్థితి తీసుకువస్తు న్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ప్రతిపక్ష నేతకు మద్దతుగా నిలిచినందుకు మా పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం అని ఆయన విమర్శించారు.మోదీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే స్పీకర్ వ్యవహరించారని ఇది ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తూ దీనిపై మేము పోరాడతామని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో భారత్‌చైనా ఘర్షణ, ఆపరేషన్ సిందూర్ అంశాలు ప్రస్తావించబడినప్పటికీ,ఆ తరువాత జరిగిన కీలక ఘటనను బీజేపీ దాచాలని చూస్తోందని




ఆరోపించారు.వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన 'బ్రాండ్ మోదీ' ప్రతిష్ఠ దెబ్బతింటుందనే భయంతో నిజాన్ని దాచు తున్నారని,కానీ నిజం బయటకు వస్తుందని నిజం నిలకడగా గెలుస్తుందని వంశీ కృష్ణ అన్నారు.

## రాయికల్ మున్సిపల్ 11 వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తా..

**బీఆర్ఎస్ అభ్యర్థి మారంపల్లి సాయికుమార్**



**రాయికల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో 11వ వార్డు రిజర్వేషన్ నుండి మారంపల్లి సాయికుమార్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఉత్సాహవంతుడు గతంలో మూడో వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీపై గెలిచి అవార్డులో ఎంతో అభివృద్ధి చేసి సిసి రోడ్లు మురికి కాలువలు త్రాగునీరు అందించనాని ఈసారి 11వ వార్డులో పోటీ చేస్తున్నాను,ఇక్కడ ప్రజలు నాకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తూ మురికి కాలువలు,అలాగే సిసి రోడ్లు, త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తానని,ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానాని నాకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## ఆలయ అభివృద్ధి పనులకు రూ.50వేలు అందజేసిన సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి మేడ్చల్ మండలం మాజీ జెడ్పిటిసి గుండ్ల పోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.50వేలను విరాళంగా అందజేయడం జరిగింది.ఆలయ నిర్వహకులు శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్ళు..

**ఐ.ఆర్.సి.టి.సి.-టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్**



**మంచిర్యాల,ఫిబ్రవరి09 (సూర్యరేఖ)** తీర్థ యాత్రలకు వెళ్ళే వారి కోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ.ఆర్.సి. టి.సి. –టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ తెలిపారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.కృష్ణమూర్తి రైల్వేశాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజెస్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ...తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21,ఏప్రల్ 14 తేదీలలో 2 ప్రత్యేక ప్యాకేజీలను"భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు"ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీలో మార్చి21వ తేదీన ప్రారంభమై 28వ తేదీ వరకు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (తిరువణ్ణామలై, రామేశ్వరం మధురై, కన్యాకుమారి త్రివేంద్రం తిరుచ్చి,తంజావూరు) ఉంటుందని ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర రూ.14.700 వేలు,3ఎ.సి.ధర 22 వేల 300 రూపాయలు 2ఎ.సి.ధర రూ.28.700 ఉంటుందని తెలిపారు.ఈ యాత్ర సికింద్రాబాద్ జనగాం కాజీపేట, వరంగల్ మహబూబాబాద్ ఖమ్మం మధిర విజయవాడ తెనాలి ఒంగోలు,నెల్లూరు,గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు.2వ ప్యాకేజీలో ఏప్రల్ 14వతేదీన ప్రారంభమై 24వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ఉజ్జయిని (మహాకాళేశ్వర్& ఓంకారేశ్వర్)ద్వారక (నాగేశ్వర్) సోమనాథ్ (సోమ్నాథ్) పూణే (భీమశంకర్),నాసిక్ (త్రయంబకేశ్వర్),ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) ఉంటుందని ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17 వేల 600 రూపాయలు 3 ఎ.సి. ధర 26 వేల 700 రూపాయలు,2 ఎ.సి.ధర 34వేల 600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు.ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి,నిజామాబాద్ ధర్మాబాద్, ముద్ఖేడ్ హజూర్ సాహిబ్ నాందేడ్,పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రైలు బస్సు,హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రాత్రి భోజనం),వాటర్ బాటిల్,టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు (అదనపు ఖర్చు లేదు),ప్రయాణ భీమా,రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితమని తెలిపారు.ప్రతి రైలులో 639మంది ప్రయాణికులు ఉంటారని,ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకురుస్తారని కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్,రైలులో సి.సి.కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు.టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281030727, 9281030759 లకు సంప్రదించాలని మరిన్ని వివరాలకు వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి మద్దతు లేకుండానే మక్తల్ పుర పీఠంపై కమలం జెండా ఎగురవేస్తాం

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు.**

**ఎంపీ అరుణమ్మ.**





**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి09(సూర్యరేఖ)** మక్తల్ మున్సిపాలిటీపై ఎమ్మెల్సీ ఓటుతో చైర్మన్ పదవులు సాధించాం..మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా బిజెపి పార్టీ మస్తు ఊపులో ఉందని తప్పకుండా మక్తల్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరను ఖాయమని ఊపులో ఉన్నామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రంలో అమలౌవుతున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యానికి,తాగునీటి కటకట నివార్ణకు డ్రైనేజీలకు సిసి రోడ్లకు,కేంద్ర ప్రభుత్వం సగం నిధులు ఇస్తుంటే వాటిని పేర్లు మార్చి రాత్రికి రాత్రే మక్తల్లో శిలాఫలకాలు వేసి శంకుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. స్థానిక మంత్రి రాజకీయంలో రాకన్నా ముందే స్వర్గీయ మాజీ ప్యానల్ స్పీకర్ చిట్టెం నర్సిరెడ్డి కృష్ణానదిపై ఎత్తిపోతల పథకాలు ప్రారంభించారు. బీమా ప్రాజెక్టు కోసం అహర్నిశలు కృషి చేశారని.ఆయన పోరాట ఫలితం వల్లనే ఈ ప్రాంతంలో జీవనది కృష్ణానది నీటిని సాగుకు మళ్ళించి,వేలాది ఎకరాలను సాగుబడిలోకి తెచ్చారన్నారు.కేంద్ర ప్రభుత్వం వల్లనే జాతీయ రహదారులు,నాలుగు వర్షల రోడ్లు,ప్రాంత ప్రజల తాగునీటి సౌకర్యం కోసం కోట్ల రూపాయలతో అమృత్ జల్ పథకం నిధులు మంజూరు చేసిందని. మక్తల్ ట్యాంక్ బండిపైన టూరిజం అభివృద్ధి కింద మూడున్నర కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,దానిపై రాష్ట్ర ప్రభుత్వం తమ అభివృద్ధి చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని,ఈ ప్రాంతంలో రైల్వే,రహదారులు అభివృద్ధి పనులు ఊపొందుతూ ఉన్నాయని దానికి ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఆకర్షితులై అన్ని మున్సిపాలిటీల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు దిశలో అభ్యర్థులు ఉరకలేస్తున్నారని,ఇక్కడ కూడా పూర్తి మెజార్టీతో మక్తల్ మున్సిపాలిటీపై రెండవసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాలని,ఈ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు ఇందులో మంజూరుకి కృషి చేస్తానని ఆమె అన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**వచ్చే నెల నుండి పెన్షన్,లు అందిస్తాం..**

**కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..**

**కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి..**

**రాష్ట్ర గనులు కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**








**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,క్యాతన్ పల్లి పట్టణం అభివృద్ధి సాధించాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర గనులు కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం ఆయన విస్తృతంగా ప్రచారం చేపట్టారు. సందర్భంగా పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డులు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వచ్చే నెల నుండి పెన్షన్లు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.పట్టణ ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ చేపట్టి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ఎమ్మెల్యే బాల్కసుమన్ ఒక్కసారైనా వార్డుల్లో పర్యటించాడా అని ఆయన ప్రశ్నించారు.కెసిఆర్ చిన్న కొడుకునని చెప్పుకుంటూ బాల్కసుమన్ చెన్నూరు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, అక్రమంగా భూదందాలు ఇసుక మాఫియాను పెంచి పోషించి వేలాది కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని విమర్శించారు.కమిషన్లు వచ్చే చోట రోడ్లు, డ్రైనేజ్,లు నిర్మించారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మౌలిక వసతులపై దృష్టి సారించానని, నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఒక్క నిరుపేద కుటుంబానికి ఇవ్వలేదని మండిపడ్డారు.విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని,కాకా కుటుంబం ఎప్పటికీ ప్రజా సేవకే అంకితం అని స్పష్టం చేశారు.అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కాళ్ళ వంటివని రెండింటి సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు,పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# మైతాపుర్ మూడో వార్డులో మురికి కాలువ నిర్మించండి



**రాయికల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంను మైతాపుర్ గ్రామ మూడవ వార్డులో గతంలో నిర్మించిన మురికి కాలువ వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నారు.ఆ వార్డులో మురికి కాలువ నిర్మించి మెయిన్ రోడ్డులో గల మురికి కాలువలోకి కలపకుండా వదిలి వేయడంతో మురికి కాలువలో ప్రవహిస్తున్న మురికి నీటి వలన ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలై హాస్పిటల్లో చికిత్సలు పొందిన కూడా నేటి వరకు మూడవ వార్డు ప్రజలు కోలుకొని పరిస్థితి ఉంది.మురికి కాలువలో నీళ్లు నిండిపోయి నీళ్లు అన్ని ఇండ్లలోకి మురికి నీరు పోవడంతో నివసిస్తున్న ప్రజలు పెద్ద మనుషులు అందరు మురికి నీటి వాసనతో రోగాల భారీనపడి హాస్పిటల్స్ పాలవుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి ఆ వార్డులో నిర్మించిన మురికి కాలువను సగం వరకు నిర్మించిన కాలువ నుండి రోగాల భారీన పడకుండా మురికి కాలువను వెంటనే పూర్తి చేసి ఆ వార్డులోని ప్రజల ను కాపాడాలని పంచాయతీ కార్యదర్శి వేణుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఉపసర్పంచ్ దొంగ ప్రణయ రెడ్డి,మూడవ వార్డు సభ్యులు అనుమల రమ సత్యనారాయణ సభ్యులు బుస గంగా మల్లయ్య తోగీటి నవీన్ బతిని శ్రీనివాసు పరమేశ్వర్ బొమ్మన లక్ష్మి బాబు లింగంపల్లి లక్ష్మణ్,కొల్ల ప్రమీల నారాయణ నాయకులు అనుముల సత్యనారాయణ,కొల్ల వేణు గోపాల్, పురాణం భవానీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సర్వేలో ముందంజలో 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్

**అభివృద్ధి లక్ష్యమని హామీ..**

**ఆదరించండి నిస్వార్థంగా సేవ చేస్తా..**



**క్యాతన్ పల్లి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి పట్టణంలోని 17వ వార్డులో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ ముందంజలో దూసుకెళ్తున్నాడు. ప్రచార సభలకు వస్తున్న జన సందోహం,ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం కూడా ఈ సంకేతాలను మరింత బలపరుస్తున్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న గుర్రం శ్రీనివాస్ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని చెబుతున్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డ్ ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించేందుకు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని, తనను ఆదరించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ కోరారు. సోమవారం వార్డు పరిధిలోని జర్నలిస్ట్ కాలని, బాలాజీ టౌన్ షిప్,పద్మావతికాలని సాయికుటీర్ కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన వంతుగా వార్డు ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని,తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడిని కాదని,వార్డులోనే 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల మెరుగుదల ప్రజలకు అవసరమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని తనను ఆదరించాలని కోరారు.వార్డులో కనీస సౌకర్యాలు,మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.వార్డు పరిధిలో ధార్మిక సేవా కార్యక్రమంలో బాగంగా తన సొంత స్థలంలో రామాలయం నిర్మాణం చేపడతానన్నారు. అర్హులైన వృద్ధులు,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.వార్డులో దొంగల బెడద నివారించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కల్పిస్తామన్నారు.నిరుపేద ఉన్నత విద్యా వంతులకు క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు.వార్డ్ ప్రజలు తనను ఆదరించి తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఆయన మద్దతు దారులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్లో మురికి కాలువల సమస్య పై గళం ఎత్తిన జనసేన పార్టీ

**- జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్ధన్**



**రాయికల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ) :** జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం మున్సిపల్ కౌన్సిలర్ ప్రచారం లో భాగంగా జనసేన పార్టీ తరుపున 3, 5, 8, 11,12 వార్డుల్లో జనసేన పార్టీ అభ్యర్థుల విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో ఉన్న ప్రజలు తమ సమస్యలు తెలుసుకున్నారు. పలు సమస్యలపై గళం ఎత్తిన జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన స్థితిలో ఉందని మాజీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు కారణమని సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కరించే వాడే నాయకుడు అలాంటి నాయకున్ని ఎన్నుకొని ప్రజలు మోసపోయారని ప్రతి వార్డులో సమస్యలు అడిగి తెలుసుకునే వాడు నాయకుడు అని ఎద్దేవా చేశారు. దీనికి ముఖ్య కారణం మున్సిపల్ పరిధిలో ఉన్న డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ అధికారులను ప్రభుత్వ పని తీరును ఎండగడుతూ జనసేన జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రజల తరుపున ప్రజా సమస్యల తరుపున జనసేన పార్టీ అండగా ఉంటుందని, మున్సిపల్లో ఉన్న ప్రతి సమస్యకై పరిష్కారం దిశగా జనసేన పార్టీ పని చేస్తుందని మా పార్టీ గెలిచిన ఓడిన తాము మీకు సేవకులమని ఇప్పటినుంచి జనసేన కుటుంబంగా భావించాలని ఆయన అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున పోటీ చేస్తున్నా జనసేన పార్టీ అభ్యర్థులను ప్రతి ఒక్క అభ్యర్థిని ఆశీర్వదించి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో జనసేన జగిత్యాల నియోజకవర్గ మండల అధ్యక్షులు కో ఆర్డినేటర్ ల బొల్లి రాము, రాయికల్ మండల కోఆర్డినేటర్లు తోకల శ్రీధర్, బత్తిని బాబుగౌడ్, బెక్కం ప్రవీణ్, జైపాల్ రెడ్డి, నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# టీజీపీఏలో సెల్ఫ్ లెర్నింగ్ డిజిటల్ బాండెడ్ లేబర్ ట్రైనింగ్ మాడ్యూల్ ఆవిష్కరణ








**పాల్గొన్న రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** బాండెడ్ లేబర్ డే సందర్భంగా ఆర్‌బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ,ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో "వెట్టిచాకిరి (బాండెడ్ లేబర్) అవగాహన పోస్టర్",సెల్ఫ్ లెర్నింగ్ డిజిటల్ బాండెడ్ లేబర్ ట్రైనింగ్ మాడ్యూల్ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాండెడ్ లేబర్ సిస్టమ్(రద్దు) చట్టం-1976అమలులోకి వచ్చి 50సంవత్సరాలు పూర్తైనప్పటికీ,వెట్టిచాకిరి ఇప్పటికీ దాచిన,రూపాంతరం చెందిన రూపాల్లో కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుందని వివరించారు.బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదని బాధితులను గుర్తించి రక్షించి చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో శిక్షణ ఎంతో అవసరమని స్పష్టం చేశారు.పోలీస్ సిబ్బందికి ఉపయోగపడేలా రూపొందించిన ఈ సెల్ఫ్ లెర్నింగ్ డిజిటల్ ట్రైనింగ్ మాడ్యూల్ చట్టపరమైన అవగాహన విధానపరమైన మార్గదర్శకాలు మానవీయ దృక్పథాన్ని అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. అకాడమీ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది తమకు అనుకూలమైన సమయంలో ఈ మాడ్యూల్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు అభిషేక్ జోషెఫ్ మట్లాడుతూ. రాజ్యాంగం కల్పించిన హక్కులు పెద ప్రజలకు అందటం లేదని బాండెడ్ లేబర్ సిస్టమ్ (రద్దు) చట్టం-1976అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైనప్పటికీ ఈవిధానం పోలేదని ఆ కార్మికులకు వారి హక్కులు తెలిసే విధంగా ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ కృషి చేస్తుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాండెడ్ లేబర్ నుంచి బయటపడిన దాసరి శివమ్మ నాగర్ కర్నూల్ నుండి రాజస్థాన్ వరకు వెట్టి చాకిరికి వెళ్లి తమ సహచరులతోని బయట పడిన విధానం గురించి,సొంత ఊరిలో ప్రభుత్వం పోలీసులు చేసిన సహాయము గురించి వివరించారు.తర్వాత తను నాయకురాలుగా ఉండి తమ చెంచు గిరిజన బిడ్డలకు ప్రభుత్వం ద్వారా తను చేస్తున్న పనులను వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు భాస్కర్ వేణుగోపాల్ షబిన్ జాన్,మెరక మణిలు పాల్గొని ప్రసంగించారు.వారు బాండెడ్ లేబర్ గుర్తింపు బాధితుల రక్షణ,పునరావాస చర్యలు శాఖల మధ్య సమన్వయం ప్రాధాన్యతపై వివరించారు.ఈ డిజిటల్ మాడ్యూల్ ద్వారా పోలీస్ అధికారుల సామర్థ్యం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా బాండెడ్ లేబర్ పట్ల సున్నా సహన విధానం పాటిస్తూ,దోపిడీ లేని సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డి.మురళీధర్ కవిత వెంకటేశ్వర్లు కె.ఆర్.కె.ప్రసాద్ మధుకరస్వామి శ్రీరామమూర్తి అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటావెంకట్రావ్ నాగేశ్వరరావు నరహరి రమణ వి.శ్రీనివాసరావు డాక్టర్లు ధనజ రవికుమార్ వరలక్ష్మి డీఎస్పీలు సతీష్ కుమార్,ఆదూరి శ్రీనివాసరావు ఎన్.రామారావు సందీప్ రెడ్డి కె.బాస్కర్ దేవారెడ్డి టి.అమృత్ రెడ్డి కృష్ణ, టి.శ్రీనివాస్,ఇండోర్,అవుట్ డోర్ ఆర్ఐలు ఇతర అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ విద్యాక్షేత్ర తొలి వార్షికోత్సవం










**రాజేంద్రనగర్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి శ్రీకృష్ణ విద్యాక్షేత్ర పాఠశాల తొలి వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించింది. విద్య సంస్కృతి ఆధ్యాత్మికతల సమన్వయంగా ఈ కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రటేరియట్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ బండారు నారాయణ హాజరై వేడుకలను ప్రారంభించి,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమగ్ర విద్య అందించడంలో పాఠశాల చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమానికి ఇతర ప్రముఖఅతిథులుగా బీజేపీ నాయకులు మొంద్ర కొమరయ్య ఎన్.మల్లారెడ్డి సాబాద విజయ్ తదితరులు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు విష్ణు సహస్రనామాలు,భగవద్గీత శ్లోకాలు గోవింద నామాలను భక్తి శ్రద్ధలతో ఆలపించి అందరి ప్రశంసలు పొందారు.అలాగే కృష్ణ వైభవం పేరిట నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో నరసింహస్వామి శ్రీకృష్ణుడు, వెంకటేశ్వర స్వామి పాత్రలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను భక్తి భావంతో మంత్రముగ్ధులను చేశారు.ఇదేకాక యోగా ప్రదర్శనలు,సంగీత కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చక్కగా ప్రదర్శించారు. విద్యతో పాటు ఆధ్యాత్మిక,సాంస్కృతిక విలువలను ప్రతిబింబించిన ఈ తొలి వార్షికోత్సవం అందరి మన్ననలను పొందింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చైర్‌పర్సన్ రాధమ్మ డైరెక్టర్ రవికిరణ్ రెడ్డి,డైరెక్టర్ సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు,సహకరించిన ప్రతి ఒక్కరికీ కృష్ణ విద్యాక్షేత్ర యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ నెల 11వ తేదీన ఉదయం 7గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటల లోపల పోలింగ్ కేంద్రాల గేటు లోపల ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఓటర్లు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని సూచించారు.అలాగే ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయడం,డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు ఇచ్చి ప్రభావితం చేయడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థులు లేదా వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## ఈ నెల 20వ తారీఖులోగా రైతులు పత్తి విక్రయించాలి..

**జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్**

**మంచిర్యాల,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తారీఖులోగా తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ)ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025-26 పత్తి సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని,ఈ క్రమంలో రైతులు తమ సమీపంలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ లోపు విక్రయించాలని తెలిపారు.ఈ మేరకు ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని,రైతులు ఈ విషయాన్ని గమనించి తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు.

## 8వ వార్డులో చతుర్ముఖ పోటీ..

**కామారెడ్డి,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వార్డులో చతుర్ముఖ పోటీ నెలకొంది.కాంగ్రెస్ పార్టీ నుండి షబ్బీర్ అలీ అనుచరుడు గంప ప్రసాద్,భారతీయ జనతా పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అనుచరుడు పోటీలో ఉన్నారు.భారత రాష్ట్ర సమితి నుండి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అనుచరుడు చీటీ పాండురంగారావు పోటీలో ఉన్నారు.జనసేన పార్టీ నుండి నర్సాగౌడ్ పోటీలో ఉన్నారు.8వ వార్డులో హేమాహేమీలు ఉండడంతో చతుర్ముఖ పోటీ నెలకొంది.కాంగ్రెస్ పార్టీ 8వ వార్డును చాలెంజిగా తీసుకొని షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్ అలీ గంప ప్రసాద్ కు ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎలాగైనా 8వ వార్డులో గెలిచి తన సత్తా చూపించాలని చూస్తున్నారు.భారతీయ జనతా పార్టీ నుండి శ్రీధర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ శ్రీధర్ రెడ్డికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీకి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తనయుడు గంప శశాంక్ పార్టీ బాధ్యతలు తీసుకొని భారత రాష్ట్ర సమితి అభ్యర్థి పాండురంగారావు గెలుపునకు కృషి చేస్తున్నారు.జనసేన పార్టీకి పార్టీ సీనియర్ నాయకులు నక్క మల్లేష్ బాధ్యతలు తీసుకొని ఎలాగైనా కామారెడ్డి మున్సిపాలిటీలో 8వ వార్డు గెలిచి జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ ఇవ్వాలని తన స్వయ శక్తుల ప్రయత్నిస్తున్నారు.దీంతో 8వ వార్డులో చతుర్ముఖ పోటీ నెలకొంది.

## మధిర అంటే నాకు ప్రాణం ఉప ముఖ్యమంత్రి భట్టి


**మధిర :** నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన మీ రుణం తీర్చుకోవడమే నా ఏకైక లక్ష్యమని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అయన ఎన్నికల ప్రచారంలో పాల్గోన్నారు. భట్టి మాట్లాడుతూ మధిర కీర్తి ప్రతిష్టలను పెంచుతూ, మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యతను నేను తీసుకుంటున్నానని అన్నారు. హైదరాబాద్, అమెరికా తరహాలో మధిరలో అత్యున్నత వైద్య రక్షణ సదుపాయాలు కల్పిస్తాం. రెప్పపాటు కూడా కరెంటు పోకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థను, స్వచ్ఛమైన నగరం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేస్తున్నాం. పట్టణ విస్తరణకు కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు పనుల కోసం ఇప్పటికే నిధులు జమ చేశామని అన్నారు. వర్షపు నీరు, మురుగు నీటి తరలింపునకు ప్రత్యేక మార్గాలు నిర్మిస్తూనే, వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్ మరియు బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నాం. మన బిడ్డలు పోటీ పరీక్షలకు మధిరలోనే సిద్ధమయ్యేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రత్యేక శిక్షణ, లోన్లు మరియు ఇండస్ట్రియల్ పార్కులో స్థలాలు కేటాయిస్తాం. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం. డంపింగ్ యార్డ్ తొలగించి వైరా నది పరివాహక ప్రాంతాన్ని పార్కులు, వాకింగ్ ట్రాక్లతో సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో వీసమెత్తు అవినీతి జరగకుండా నేనే స్వయంగా నాణ్యతను పర్యవేక్షిస్తాను. అభివృద్ధి అంటే మధిర అన్నట్టుగా రాష్ట్రానికే రోల్ మోడల్గా నిలుపుతానని అన్నారు.

## సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటాం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర..

**సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో తమపై ఉన్న విశ్వాసమే దీనికి నిదర్శనమన్నారు. ప్రత్యర్థి పార్టీల ర్యాలీలకు సరైన ఆదరణ లేదని, వారి ప్రసంగాల్లోనే ఓటమిని అంగీకరించారని విమర్శించారు.గత రెండేళ్లలో పాలకుల మార్క్ అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని, రైతు బంధు, పెన్షన్ పెంపు, తులం బంగారం వంటి హామీలు అమలు కాలేదన్నారు. షాదీఖానా, మినీ స్టేడియం, సామాజిక భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయని, 100 పడకల ఆసుపత్రి పూర్తయినా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ఆరోపించారు. సింగరేణి బాధితులకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ప్రశ్నించారు.తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎప్పుడూ జూదం ఆడలేదని స్పష్టం చేశారు. గత 15 ఏళ్లుగా ప్రజలకు సేవ చేసినట్లే ఇకముందు కూడా ప్రజల మధ్యలోనే ఉంటానన్నారు. సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ ఓటర్లు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు.

## ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది కేటాయింపు జిల్లా కలెక్టర్ కె. హైమవతి

**సిద్దిపేట :** ఈ నెల 11 జరుగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. హైమవతి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం సమక్షంలో జిల్లాలో ఎన్నికలు జరగనున్న చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు అదర్ పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్లైన్ లో కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 147 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 240 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీకి 246 మంది సిబ్బందిని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 436 మంది సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది. ఎలక్షన్ విభాగం అధికారులు, ఈడియం ఆనంద్ మరియు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ‘గాయపడ్డ సింహం’ ట్రైజర్ రిలీజ్.. తరుణ్ భాస్కర్ కొత్త అవతారంలో..!

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ‘పెళ్లి చూపులు’తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, ‘ఈ నగరానికి ఏమైంది’ సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు ‘గాయపడ్డ సింహం’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన “ట్రైజర్” ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తేడ అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది. వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. దర్శకుడిగా ఇప్పటికే విజయాలు అందుకున్న తరుణ్ భాస్కర్‌కు నటుడిగా ఈ సినిమా ఎలాంటి బ్రేక్ ఇస్తుందో చూడాలి. వినోదంతో పాటు సమాజంలోని యువత సమస్యలను టచ్ చేస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



## కన్నడ చిత్రసీమలోకి మీనాక్షి చౌదరి ఎంట్రీ?

టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మీనాక్షి చౌదరి, కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రక్షిత్ శెట్టి నటించిన సూపర్ హిట్ చిత్రం ‘777 చార్లీ’ సీక్వెల్‌లో ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం మీనాక్షి నాగచైతన్యతో ‘వృషకర్మ’తో పాటు మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది. తన పట్టుదలతో, సరైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ మీనాక్షి రాబోయే రోజుల్లో ఇతర ఇండస్ట్రీల్లోనూ తన సత్తా చాటుతుందని అభిమానులు నమ్ముతున్నారు. ఇటీవల కాలంలో తెలుగులో మీనాక్షి వరుస హిట్లతో దూసుకుపోతోంది. ముఖ్యంగా ‘గుంటూరు కారం’, ‘లక్కీ భాస్కర్’, ‘ సంక్రాంతికి వస్తున్నాం ‘ వంటి చిత్రాలు ఆమె ఖాతాలో భారీ విజయాలుగా నిలిచాయి. ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో మీనాక్షి క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లిందని చెప్పొచ్చు.

## బుల్లిరాజు కొత్త సినిమా.. పవర్‌ఫుల్‌గా టీజర్



అనన్య శర్మ, ఎస్ కృష్ణ ప్రధాన పాత్రల్లో వస్తోన్న లేటేస్ట్ మూవీ హై. ఈ సినిమాకు ఎస్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇమేజ్‌స్పార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, మైరా క్రియేషన్స్ బ్యానర్లపై హరీష్ పెద్ది, ఎస్ కృష్ణ, శేఖర్ దివ్వెల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేశ్ చేతుల మీదుగా ఈ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే యూత్‌ఫుల్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో సన్నివేశాలు క్రైమ్ స్టోరీని తలపించేలా ఉన్నాయి. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు(రేవంత్) ఈ టీజర్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా కనిపించాడు. కాగా.. ఈ సినిమాలో రేవంత్ (బుల్లిరాజు), పల్లవి దొర, కృష్ణ కమల్, సాయికృష్ణ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వికాస బాదిసా సంగీతమందిస్తున్నారు.

## మరోసారి భయపెట్టబోతున్న ఆది సాయికుమార్!




‘శంబాల’ చిత్రంతో రీసెంట్‌గా ఆది సాయి కుమార్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. మరోసారి అద్భుతమైన కథతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆది సాయికుమార్ హీరోగా, గ్లామరస్ హీరోయిన్ వేదిక హీరోయిన్‌గా నటించిన హారర్ థ్రిల్లర్ మూవీ ‘జంగిల్’ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సరికొత్త కథనం, ఒళ్లు గగుర్పొడిచే నేపథ్యం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందింది అని చిత్రయూనిట్ చెబుతోంది. ఈ చిత్రాన్ని ఫ్రైడే పిక్చర్స్ బ్యానర్ మీద రాఘవ రెడ్డి పబ్బతి ప్రతిష్టాత్మకంగా తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. థియేట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్‌తో పాటు అన్ని హక్కులను ఫ్రైడే పిక్చర్స్ స్వాధీనం చేసుకోవడం విశేషం. అతి త్వరలోనే గ్రాండ్ రిలీజ్ ప్లాన్ చేస్తోంది టీం. ప్రస్తుతం ‘జంగిల్’ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఫైనల్ వీఎఫ్ఎక్స్ వర్క్స్ శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ మూవీలో ఆది సాయికుమార్ పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. అలాగే వేదిక పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. హారర్‌తో పాటు సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రేక్షకులను చివరి వరకు కట్టిపడేస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ట్రైలర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా లాంచ్ చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఇకపై కంటిన్యూగా అప్డేట్‌లను ఇస్తామని టీం చెబుతోంది.



## ఫైనల్‌గా సెట్స్ మీదకు హనుమాన్ 2!

‘హనుమాన్’ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మరో పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ‘హనుమాన్ 2’. ఈ సినిమాపై ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. ప్రేక్షకులు అండ్ సినీ లవర్స్‌లో హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. అలాగే హనుమంతుడిగా రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌కు కూడా నెట్టింట్ సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ మధ్య కాలంలో హనుమాన్ 2 నుంచి ఒక్క అప్డేట్ కూడా రాకపోవడంతో అసలు ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్న క్రమంలోనే తాజాగా అదిరిపోయే బజ్ నెట్టింట సందడి చేస్తుంది. చాలా గ్యాప్ తర్వాత ప్రశాంత్ వర్మ ‘హనుమాన్2’ సినిమాను లాక్ చేసినట్లు తెలుస్తుంది. మార్చి నుండి షూటింగ్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తుండగా.. వచ్చే ఏడాది గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

## ధనుష్‌తో ప్రేమాయణం .. మృణాల్ ఠాకూర్‌పై మరో హీరో పూల వర్షం.. !



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉండడం మనం చూస్తూ ఉన్నాం. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం ‘దో దీవానే షెహర్ మే’ ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కానీ ప్రమోషన్‌లకు అతీతంగా కూడా కలిసి కనిపించారనే వార్తలు రావడంతో ఊహాగానాలు మరింత పెరుగుతున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ తెలుగు, హిందీ భాషల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ‘దో దీవానే షెహర్ మే’ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా ‘డెకాయిట్’ ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మృణాల్ వ్యక్తిగత జీవితం, కెరీర్ రెండూ కూడా వార్తల్లో నిలుస్తున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,